TELTEL/2021/81079

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం ఎడిటర్ : అనిల్ కుమార్

CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

సంపుటి : 4 సంచిక: 141 బుధవారం ఏప్రిల్ 17,2024 పేజీలు 16 వెల :6/-

హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

# గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు

**ఐఏఎస్ అధికారి నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థ**

**ఏజెంట్ల మోసాల కట్టడికి చర్యలు**

**కార్మికులు మరణిస్తే.. రూ.5 లక్షల బీమా**

**సెప్టెంబరు 17లోగా సమస్యలన్నింటికీ పరిష్కారం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ**



అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
ఇతర దేశాలకు వెళ్లే కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గల్ఫ్ దేశాల్లో పనిచేసే కార్మికుల హక్కులు, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, దీని కోసం జ్యోతిరావ్‌పులే ప్రజా భవన్‌లో సీనియర్ ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ఇక్కడ పాస్‌పోర్ట్ కౌంటరును, కార్మికుల తరపున ఏ దేశంతోనైనా సంప్రదించే పకడ్బందీ వ్యవస్థనునెలకొల్పుతామన్నారు. హోటల్ తాజ్‌డెక్కన్‌లో గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మికులకు పలు హామీలిచ్చారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక విధానం రూపొందిస్తున్నామని, త్వరలోనే కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి, వారి సలహాలతో తుదిరూపు ఇస్తామని పేర్కొన్నారు. ఏజెంట్ల మోసాల కట్టడికి చర్యలు తీసుకుంటామని, వారికి చట్టబద్ధత ఉండేలా చూస్తామని స్పష్టం చేశారు.

గల్ఫ్ కార్మికులకు బీమాను కూడా అమలు చేస్తామని, కార్మికుడు మరణించిన సందర్భంలో.. అతడి కుటుంబానికి రూ.5 లక్షల బీమాను అందజేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సెప్టెంబరు 17లోగా గల్ఫ్ కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేయాల్సిన పనులు కొన్ని ఉంటాయి. కేంద్రంతో మాట్లాడేవాళ్లు ఉండాలి. పార్లమెంటులో మీ గొంతు వినిపించేందుకు నిజామాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌ను, జీవన్‌రెడ్డి అన్నను గెలిపించండి. చెప్పిన అన్ని పనులు చేసి పెట్టే బాధ్యత నాది' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ఉత్తర తెలంగాణ నుంచి ఎక్కువమంది గల్ఫ్ కార్మికులు ఉన్నారు. ముఖ్యంగా జగిత్యాల, కోరుట్ల, ఆర్మూర్‌లో అత్యధికంగా ఉన్నారు. వీరి లావాదేవీలు నిర్వహించడానికి కొన్ని బ్యాంకులే ప్రత్యేకంగా ఏర్పడ్డాయంటే పరిస్థితి అర్థమవుతుంది. చాలా రోజుల నుంచి గల్ఫ్ కార్మికుల సమస్యల గురించి వింటున్నాం. ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే రాజకీయపార్టీలు స్పందిస్తాయనే అపోహ మీకుంది. కొన్నిసార్లు అది వాస్తవం కూడా. గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికుల విషయంలో కేరళ రాష్ట్రం, ఫిలిప్పీన్స్ దేశం అమలు చేస్తున్న విధానాలనూ అధ్యయనం చేశాం. మిగతా 2 పేజీలో

# పోలీసులకు కేసీఆర్ వార్నింగ్

## బీఆర్ఎస్ వారిని పోలీసులు సభకు రాకుండా ఆపేస్తున్నారని ఆగ్రహం

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే మీ గతి ఏమవుతుందో ఆలోచించండి: మీ డ్యూటీ మీరు చేయాలని పోలీసులకు సూచన
అన్నీ రికార్డ్ చేస్తున్నామని వ్యాఖ్య పోలీసులకు, పోలీస్ ఉన్నతాధికారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే మీ గతి ఏమవుతుందో ఆలోచించండని హెచ్చరించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీఆర్ఎస్ వారిని పోలీసులు సభకు రాకుండా ఆపేస్తున్నారని మండిపడ్డారు. పోలీస్ మిత్రులకు ఓ విజ్ఞప్తి చేస్తున్నానని... మీ డ్యూటీ మీరు చేయండని సూచించారు. బీఆర్ఎస్ కూడా పదేళ్లు అధికారంలో ఉందని గుర్తు చేశారు. అమాయకులను బెదిరించడం... కొట్టడం... బీఆర్ఎస్ ఫ్లెక్సీలను పీకేయడం సరికాదన్నారు.



పోలీసులు తమ అరాచకాలను బంద్ చేయాలని హెచ్చరించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మీ గతి ఏమవుతుందో చూడాలన్నారు. పదేళ్లు మేం అధికారంలో ఉండి ఒక్కరినైనా వేధించామా? అని ప్రశ్నించారు.

'పోలీస్ సోదరురాలా... మేం అన్నీ రికార్డ్ చేస్తున్నాం. ప్రజల స్పందన చూసి అయినా మారాలి. డీసీపీ గారు మీరు మారాలి. లేదంటే ప్రజలు మీ మీదకు తిరగబడే రోజులు వస్తాయి జాగ్రత్త. మా కార్యకర్త... పెద్దపల్లి జిల్లా ధర్మారానికి చెందిన మన తెలంగాణ ఉద్యమకారుడు దల్వాజీ మాధవరావు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ఈరోజు అతను కరీంనగర్ జైల్లో ఉన్నాడు. డీజీపీకి గౌరవం ఉంటే మాధవరావు అంశంలో విచారణ జరిపించాలి. అతనిపై దౌర్జన్యానికి పాల్పడిన ఎస్సై, సీఐలపై చర్యలు తీసుకోవాలి. లేదంటే తస్మాత్ జాగ్రత్త. న్యాయస్థానం తలుపు తడతాం. మేం కూడా మస్తుగా చూశాము' అని హెచ్చరించారు. మేం ఎప్పుడూ పోలీసులతో దౌర్జన్యాలు చేయించలేదని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం... అంబేద్కర్ జయంతి రోజున ఆ మహనీయుడిని అవమానించిందని, కనీసం నివాళులర్పించలేదని ధ్వజమెత్తారు.

# భారాస అధ్యక్షుడు కేసీఆర్‌కు ఈసీ నోటీసు

## సిరిసిల్లలో చేసిన వ్యాఖ్యలపై 18లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భారాస అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం నోటీసు జారీ చేసింది. ఈ నెల అయిదో తేదీన సిరిసిల్లలో కేసీఆర్ ప్రసంగంలో.. ప్రత్యర్థి పార్టీపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారంటూ వచ్చిన ఫిర్యాదుపై ఈ నోటీసు జారీ చేస్తున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. కేసీఆర్ సిరిసిల్లలో అవమానకర, అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అవి ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఉన్నాయంటూ పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ ఈ నెల ఆరో తేదీన కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మిగతా 2 పేజీలో

# భద్రాచలం సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ అనుమతి




# మా అభ్యర్థుల గెలుపును ఆపలేరు: సీఎం రేవంత్

## భారాస నుంచి హస్తం గూటికి చేరిన కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు



అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పూర్వ ఆదిలాబాద్ జిల్లా వాసి, భారాసకు చెందిన కేంద్ర మాజీ మంత్రి ఎస్.వేణుగోపాలాచారి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాసి, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు మంగళవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వచ్చి రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయన.. వారి మెడలో పార్టీ కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీ నిజామాబాద్ లోక్‌సభ అభ్యర్థి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ కారణంగానే ఇతర పార్టీల నేతలు వచ్చి చేరుతున్నారని సీఎం అన్నారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ 22కి వాయిదా



అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
ఈడీ తనపై నమోదుచేసిన కేసులో పూర్తిస్థాయి బెయిల్ కోసం భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా పడింది. మంగళవారం దీనిపై విచారణ జరగాల్సి ఉన్నా రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కావేరీ భవేజా సెలవుపై వెళ్లడంతో కేసు తదుపరి విచారణను 22కి వాయిదా వేశారు. అదే రోజు కవిత ఈడీ, సీబీఐ కేసుల్లోని బెయిల్ అప్లికేషన్లపై విచారణ జరగనుంది.

# కేసీఆర్ ఇంటి సమీపంలో క్షుద్ర పూజల కలకలం!



అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
అధికారం కోల్పోయి.. నాయకులు వెళ్లిపోతూ.. కుమార్తె అరెస్టయి.. స్వయంగా గాయపడి.. లోక్ సభ ఎన్నికల వంటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది బీఆర్ఎస్. ఉద్యమ పార్టీగా 14 ఏళ్లు మనుగడ సాగించి.. పదేళ్లు అధికారంలో ఉన్న ఆ పార్టీ ఇప్పుడు ఉనికి కోసం చూసుకోవాల్సి వస్తోంది. ఇలాంటి సమయంలోనూ పట్టు సడలకుండా అధినేత కేసీఆర్ ప్రయత్నాలు సాగిస్తున్నారు. పంటలు ఎండిపోతుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పరిశీలనకు వెళ్లారు. చేవెళ్లలో బహిరంగ సభలో పాల్గొన్నారు. మిగతా 2 పేజీలో



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION

ప్రాంతీయం
అక్షర విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్

## కేసీఆర్ ఇంటి సమీపంలో క్షుద్ర పూజల కలకలం!

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :

ఫాంహౌస్ నుంచి నందినగర్ కు సీఎంగా ఉన్న సమయంలో ప్రగతిభవన్- ఫాంహౌస్ కు తరచూ రాకపోకలు సాగించే కేసీఆర్.. అధికారం కోల్పోయిన తర్వాత ఎక్కడ ఉండాలనే సమస్యను ఎదుర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం నేరుగా ఫాం హౌస్ కు వెళ్లిపోయిన ఆయన అక్కడ గాయపడి హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వైద్య అవసరాల రీత్యా ఆయన ఫాంహౌస్ కు వెళ్లలేని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నందినగర్ లోని పాత ఇంటికి మారారు. ఉద్యమ కాలం నాటి ఇల్లు కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ నందినగర్ లోని ఇంట్లోనే ఉండేవారు. అధికారంలోకి వచ్చాక అప్పటి సీఎం వైఎస్ నిర్మించిన బంగళాలోకి మారారు. అనంతరం దాని స్థానంలో ప్రగతి భవన్ నిర్మించుకున్నారు. కాగా, ఇప్పుడు నందినగర్ లోని కేసీఆర్ ఇంటికి సమీపంలో క్షుద్రపూజల కలకలం రేగింది. అలాంటి ఆనవాళ్లను గుర్తించిన స్థానికులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. %సూశ్రీంశీ ఖాళీ స్థలంలో క్షుద్రపూజలు జరిగినట్లు చెబుతున్నారు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు... ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా క్షుద్రపూజలు చేసిందెవరో దర్యాప్తు చేస్తున్నారు. ఎవరు చేశారు ? ఎప్పుడు చేశారు ? ఎవరు చేయించారు ? ఎవరి కోసం చేశారు ? నిత్యం సెక్యూరిటీ ఉండే.. కేసీఆర్ ఇంటిపక్కనే.. అందులోనూ హైదరాబాద్ లో క్షుద్రపూజలు చేయడం ఎలా సాధ్యమైంది ? అన్న కోణంలో విచారణ చేస్తున్నారు. కాగా, క్షుద్రపూజల ఆనవాళ్లు చూసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు. చెన్నైలో గబ్బర్ సింగ్ ప్రభావం ఎంత ? కాగా, కేసీఆర్ కు దైవ భక్తి చాలా ఎక్కువనే సంగతి అందరికీ తెలిసిందే. సీఎంగా ఉన్నప్పుడు తన ఫాం హౌస్ లో ఆయన అయుత చండీ యాగం నిర్వహించారు. అనంతరం కూడా యాగాలు చేశారు. యాదగిరి గుట్ట ఆలయాన్ని పునర్ నిర్మించి యాదాద్రిగా పేరు మార్చారు. విజయవాడ కనకదుర్గకూ కానుకలు పంపారు. ఇంకా అనేక ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## భద్రాచలం సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ అనుమతి

.మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యక్ష ప్రసారం చేయవద్దని ఏప్రిల్ 4న ఈసీ ఆంక్షలుఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరిన తెలంగాణ దేవాదాయ శాఖఈసీ నిర్ణయంపై రాజకీయ పార్టీల అభ్యంతరందీంతో రేపటి ప్రత్యక్ష ప్రసారానికి అనుమతి ఇచ్చిన ఎన్నిల సంఘంభద్రాచలం శ్రీసీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. రాములవారి కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయవద్దని ఏప్రిల్ 4న ఈసీ ఆంక్షలు విధించింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఈ ఆంక్షలు విధించింది. అయితే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది.నాలుగు దశాబ్దాలుగా రాములవారి కల్యాణాన్ని లైవ్ టెలికాస్ట్ చేస్తున్నామని ఆ లేఖలో పేర్కొంది. ఈసీ నిర్ణయంపై రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఎన్నికలకు, దేవుడికి సంబంధం లేదని పేర్కొన్నాయి. స్పందించిన ఎన్నికల సంఘం కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి అనుమతి ఇచ్చింది.

## భారాస అధ్యక్షుడు కేసీఆర్‌కు ఈసీ నోటీసు

.మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భారాస అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం నోటీసు జారీ చేసింది. ఈ నెల అయిదో తేదీన సిరిసిల్లలో కేసీఆర్ ప్రసంగంలో.. ప్రత్యర్థి పార్టీపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారంటూ వచ్చిన ఫిర్యాదుపై ఈ నోటీసు జారీ చేస్తున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. కేసీఆర్ సిరిసిల్లలో అవమానకర, అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అవి ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఉన్నాయంటూ పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ ఈ నెల ఆరో తేదీన కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల సంఘం కేసీఆర్‌కు నోటీసు జారీ చేస్తూ 2019 మే మూడో తేదీన కరీంనగర్‌లో చేసిన వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఉన్నాయని, ఎన్నికల సంఘం కేసీఆర్‌కు నోటీసు జారీ చేస్తూ 2019 మే మూడో తేదీన కరీంనగర్‌లో చేసిన వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఉన్నాయని,మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక జారీ చేసినట్లు గుర్తుచేసింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 2023 అక్టోబరు 30వ తేదీన బాన్సువాడ నియోజకవర్గంలో చేసిన ప్రసంగం విషయంలో కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు వ్యవహరించాలని కేసీఆర్‌కు సలహా ఇచ్చినట్లు నోటీసులో పేర్కొంది. 'ఎన్నికల నియమావళిని అందరూ తూచా తప్పకుండా పాటించాలని గత నెలలో అన్ని రాజకీయ పార్టీలకు స్పష్టం చేశాం. మీరు భారాస అధ్యక్షుడే కాకుండా మాజీ ముఖ్యమంత్రి కూడా అయినందున ప్రవర్తన నియమావళిని పాటిస్తారని ఆశిస్తున్నాం. వాస్తవ విరుద్ధమైన అంశాలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేయటం.. ప్రత్యర్థి పార్టీ లేదా అభ్యర్థులను అవమానించటమే. సిరిసిల్లలో ఈ నెల అయిదో తేదీన మీరు చేసిన వ్యాఖ్యల్లో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లు ప్రాథమిక ఆధారాలు మా దృష్టికి వచ్చాయి. ఆ మేరకు నోటీసు జారీ చేస్తున్నాం. గురువారం ఉదయంలోగా వివరణ ఇవ్వాలి' అని కేంద్ర ఎన్నికల సంఘం ఆ నోటీసులో పేర్కొంది.

# గల్ఫ్ కార్మికులకు బోర్డు

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో

**:కేరళ, ఫిలిప్పీన్స్ విధానాల అధ్యయనం**

'ఉత్తర తెలంగాణ నుంచి ఎక్కువమంది గల్ఫ్ కార్మికులు ఉన్నారు. ముఖ్యంగా జగిత్యాల, కోరుట్ల, ఆర్మూర్‌లో అత్యధికంగా ఉన్నారు. వీరి లావాదేవీలు నిర్వహించడానికి కొన్ని బ్యాంకులే ప్రత్యేకంగా ఏర్పడ్డాయంటే పరిస్థితి అర్థమవుతుంది. చాలా రోజుల నుంచి గల్ఫ్ కార్మికుల సమస్యల గురించి వింటున్నాం. ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే రాజకీయపార్టీలు స్పందిస్తాయనే అపోహ మీకుంది. కొన్నిసార్లు అది వాస్తవం కూడా. గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికుల విషయంలో కేరళ రాష్ట్రం, ఫిలిప్పీన్స్ దేశం అమలు చేస్తున్న విధానాలనూ అధ్యయనం చేశాం. కార్మికుల హక్కులు కాపాడేందుకు ఫిలిప్పీన్స్ ప్రభుత్వమే ఇతర దేశాల వ్యవస్థలను సంప్రదిస్తుంది. ఉద్యోగం ఇచ్చిన సంస్థతో చర్చలు జరుపుతుంది. దీనివల్ల కార్మికుల మనోస్థైర్యం పెరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫున గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా ఒక టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేస్తాం. గల్ఫ్ వెళ్లే వారికి ఒక వారం రోజులు శిక్షణ అందించేలా చర్యలు చేపడతాం. వారు వెళ్తున్న దేశాలు, అక్కడి యాజమాన్యం, పరిస్థితులపై అవగాహన కల్పిస్తాం. ఏదైనా సమస్య వస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలనే విషయాలను వివరిస్తాం. విదేశాలకు వెళ్లిన వారు తమ స్వస్థలంలో కొనుక్కున్న ఆస్తులకు రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నాం. వారి తల్లిదండ్రులకు వైద్యం, ఇతరత్రా సాయం చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. చనిపోయిన కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ ప్రభుత్వం మీకు సాయం చేస్తుంది. అండగా ఉంటుంది. మీ సమస్యలను వినడానికి కూడా ఓపిక లేకపోతే.. మీ ఓట్లు అడగడానికి అర్హత లేదనేది నా అభిప్రాయం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**పార్లమెంటులో ప్రస్తావించే అవకాశమివ్వండి: జీవన్‌రెడ్డి**

నిజామాబాద్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'స్థానికంగా ఉపాధి పొందలేని వారు గల్ఫ్‌లో ఉపాధిని వెతుక్కుంటూ వెళు తున్నారు. భార్యాపిల్లలను, తల్లిదండ్రులను వదిలేసి దేశం కాని దేశానికి వెళు తుండడం బాధాకరం. గత పదేళ్లలో గల్ఫ్ కార్మికులు చెమటోడ్చి స్వదేశానికి రూ.2 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చారు. కానీ గత భారాస ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మీ సమస్యలను పార్లమెంటులోనూ ప్రస్తావించేలా నాకు అవకాశం కల్పించండి' అని కోరారు.

## తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కంగ్రెస్ దే హవా: న్యూస్ ఎక్స్ సర్వే

### 17 స్థానాల్లో కాంగ్రెస్ 8 సీట్లను గెలుచుకుంటుందన్న సర్వే
### 5 స్థానాలను గెలుచుకోనున్న బీజేపీ
### మూడో స్థానానికి పరిమితం కానున్న బీఆర్ఎస్



అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ... లోక్ సభ ఎన్నికల్లో కూడా సత్తా చాటబోతోందని న్యూస్ ఎక్స్ సర్వే తెలిపింది. మొత్తం 17 ఎంపీ స్థానాలకు గాను కాంగ్రెస్ 8 స్థానాల్లో జయకేతనం ఎగురవేస్తుందని పేర్కొంది. తెలంగాణలో బలపడాలని భావిస్తున్న బీజేపీ తన లక్ష్యాలకు అనుగుణంగానే 5 స్థానాల్లో గెలుపొందుతుందని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ 3 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని చెప్పింది. ఎంఐఎం పార్టీ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్... లోక్ సభ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం కాబోతోందని చెప్పింది.

# తెలంగాణ వైపు ఏనుగుల మంద!

### మహారాష్ట్ర నుంచి వస్తాయని అటవీశాఖ అంచనా నియంత్రణపై దృష్టి.. థర్మల్ డ్రోన్ కెమెరాల కొనుగోలు 22న అటవీ అకాడమీలో వర్క్‌షాప్

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :



మహారాష్ట్రలో సంచరిస్తున్న ఏనుగుల మంద తెలంగాణలోకి వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని అటవీశాఖ భావిస్తోంది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా నుంచి రాష్ట్రంలోని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో అడుగుపెట్టొచ్చని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ రాష్ట్రంలోకి వస్తే ఏనుగుల మంద కలిగించే నష్టం తీవ్రంగా ఉండే అవకాశమున్న నేపథ్యంలో.. వాటిని నియంత్రించడం ఎలాగన్న అంశంపై దృష్టి సారించారు. అరణ్యభవన్‌లో కొద్దిరోజుల క్రితం ఆ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై చర్చించారు. ఏనుగులను నియంత్రించాలంటే.. వాటి కదలికల్ని ఎప్పటికప్పుడు కనిపెట్టడం అత్యంత కీలకం. అవి ఎక్కువగా రాత్రిపూటే సంచరిస్తాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాత్రిపూటా పనిచేసే థర్మల్ కెమెరా డ్రోన్లను కొనుగోలు చేయనున్నట్లు అటవీశాఖలో కీలక అధికారి తెలిపారు.

**ఏనుగులకు అనువైన పరిస్థితులు**

మహారాష్ట్రలో మంద నుంచి తప్పిపోయిన ఓ ఏనుగు ఏప్రిల్ తొలి వారంలో తెలంగాణ అడవుల్లో అడుగుపెట్టింది. రాష్ట్రంలో ఏనుగు సంచరించడం ఇదే తొలిసారి. చింతలమానెపల్లి, పెంచికల్‌పేట మండలాల్లో భయాందోళనలు సృష్టించిన ఆ మగ ఏనుగు.. 14 గంటల వ్యవధిలోనే ఇద్దరు రైతుల్ని బలిగొంది. ఆ తర్వాత మహారాష్ట్రకు తిరిగివెళ్లిపోయింది. రాష్ట్రంలో అది సంచరించిన ప్రాంతంలో పచ్చని పంటపొలాలు, సమృద్ధిగా నీరుంది. ఏనుగులు స్థిరపడేందుకు అనువైన పరిస్థితులున్నాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో 60-70 ఏనుగులు సంచరిస్తున్నాయి. "మహారాష్ట్రలో సంచరిస్తున్న ప్రాంతంతో పోలిస్తే ఆసిఫాబాద్ జిల్లాలో మగ ఏనుగు తిరిగిన ప్రాంతం వాటికి ఎంతో అనువైంది. ఈ కారణం దృష్ట్యా తన గుంపును ఆ మగ ఏనుగు ఇక్కడికి తీసుకొచ్చే అవకాశాలు 100 శాతం ఉన్నాయని భావిస్తున్నాం" అని అటవీశాఖలో ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'కు తెలిపారు. ఏనుగుల గుంపు వస్తే కలిగే నష్టంపై ఆయా ప్రాంతాల ప్రజల్లో అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై ఈ నెల 22న దూలపల్లిలోని అటవీ అకాడమీలో వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. అటవీ సంరక్షణ ప్రధాన అధికారి పీసీసీఎఫ్ (హెచ్‌వోఎఫ్‌ఎఫ్) ఆర్‌ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) ఎంసీ ఫర్గెయిన్‌తో పాటు అన్ని జిల్లాల అటవీ అధికారులను, అటవీ సంరక్షణకు కృషి చేసే ముఖ్యమైన స్వచ్ఛంద సంస్థల్ని సమావేశానికి అటవీశాఖ ఆహ్వానించింది. ఒడిశాలో పెద్దసంఖ్యలో ఉన్న ఏనుగుల్లో కొన్ని మందలు అక్కడ ఆవాసాలు సరిపోక పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నాయి. కొన్ని ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లగా.. అక్కడి నుంచి 60-70 ఏనుగులు మహారాష్ట్రకు వెళ్లి అక్కడ సంచరిస్తున్నాయి.

# వైభవంగా సీతారాములవారి ఎదుర్కోలు ఉత్సవం

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :

సీతారాముల కల్యాణ ఘడియలు సమీపించడంతో భద్రాచల దివ్యక్షేత్రం శోభాయమానంగా మారింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రామాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. పారాయణలతో అంతా రామమయమైంది.

**నేడు భద్రాద్రిలో జగత్కల్యాణం..:**

బుధవారం శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయం తలుపులు తెరిచి సుప్రభాత సేవ, అనంతరం తిరువారాధన నిర్వహించాక ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవరులకు అభిషేకం చేస్తారు. ఉదయం 8 నుంచి 9 వరకు ధ్రువమూర్తుల కల్యాణం నిర్వహించనున్నారు. అనంతరం కల్యాణమూర్తులకు అలంకారం చేసి ఊరేగింపుగా మిథిలా మండపానికి తీసుకెళ్తారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.






విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్

# రైతులకు అండగా భారతీయ జనతా పార్టీ

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరొల్ల రవికుమార్



అక్షర విజేత:మరికల్/ధన్వాడ:
పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశం లో శంకరొల్ల రవికుమార్ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మహబూబ్నగర్ పార్లమెంట్ సమన్వయకర్త మాట్లాడుతు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేసిన రైతు దీక్ష ఫలితమే, సోమవారం నారాయణపేటలో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఆగస్టు 15 లోపల రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పడం, కేవలం బిజెపి రాష్ట్రంలో చేసినటువంటి రైతు దీక్ష కార్యక్రమాల ఫలితమే అని వారు గుర్తు చేశారు. రైతులకు ఈ రాష్ట్రంలో ఏ విధమైన కష్టం వచ్చినా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, అలాగే కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ చేసిన రైతు దీక్ష ఫలితమే ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టోలో వారు ప్రకటించినటువంటి రైతుబంధు 15000 మరియు కౌలు రైతు 12,000, మరియు, రైతు కూలీలకు 12,000 ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ బియ్యానికి 2200 రూపాయలు ప్రకటిస్తే దానికి అదనంగా బోనస్గా 500 రూపాయలు రైతులకు ఇస్తామని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు వాటిని అమలు చేసేంతవరకు భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తూనే ఉంటుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని వారు తెలిపారు. ముదిరాజులను గెలిపిస్తే మంత్రి పదవులు ఇస్తానని చెప్పడం పై మేము స్వాగతిస్తున్నామన్నారు, అదేవిధంగా ముదిరాజ్ లో ఉన్నటువంటి ఇతర వర్గాలకు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యంగా తెలంగాణలో ఉన్నటువంటి 10 శాతం ఉన్న కురువలు, నారాయణపేటలో 20 శాతం ఉన్నటువంటి గొర్రెల కాపరులకు రెండు లక్షల రూపాయలు వారి అకౌంట్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు తక్షణమే దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో సుమారుగా 3 లక్షల మంది గొర్రెల కాపరులకు వారి అకౌంట్లో రెండు లక్షలు వేయకపోతే ఈ పార్లమెంటు ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెబుతారని వారు గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సహస్రపేత నిర్ణయాలు తీసుకుంటూ భారత దేశ అభివృద్ధిలో, ఎంతో ముందుకు వెళుతున్న, ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ఓటు వేయమని చెబుతున్నారు. పచ్చగా అభివృద్ధి చెందిన ఈ దేశాన్ని ఒక పచ్చని చెట్టులా వికసిస్తున్న ఈ దేశాన్ని గొడ్డలితో నరకమని మీరు చెబుతున్నారా అని వారు వారిని ప్రశ్నించారు. ఈ దేశంలో రైతులు, బీదలు పచ్చగా ఉంటారా అని వారన్నారు. ఈ కార్యక్రమంలో, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లంకల శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జట్రం గోవర్ధన్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పందిరి రామచందర్ యువనాయకులు చింతకుంట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల మాస కళ్యాణం

## సీతారామచంద్రస్వామి దేవస్థానం శిరసనగండ్ల గుట్ట



అక్షర విజేత చారకొండ
శిరసనగండ్ల గుట్ట లో శ్రీ సీతా రాముల స్వాములవారికి మాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.సీతారాములకు పట్టు వస్త్రాలు బహుకరించి అర్చకులు పూజలు నిర్వహించారు.స్వామివారికి గణపతి పూజ, యంత్రధారణ,కంకణధారణ,యజ్ఞోపవితదారణ, మహా సంకల్పం,మంగళాష్టకాలు,జిలకరబెల్లం,మాంగల్యపూజ,మాంగల్యధారణ,స్వాములవారికి అమ్మవారికి తలంబ్రాలు,మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు అర్చకులు లక్ష్మణ్ శర్మ, సీతారాములకు కళ్యాణం ఘనంగానిర్వహించారు. మాస కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఈరోజు శ్రీరామ నవమి స్వామి వారి కల్యాణోత్సవం జరుగుతుంది కనుక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని,రాష్ట్రనలుమూలల నుండి ఆర్టీసీ వారి బస్సుల సౌకర్యం ఉన్నందున బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా దేవాలయ చైర్మన్ రామ శర్మ,ఈవో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల నాయకులు,అధికారులు అర్చకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో పండ్ల దుకాణం దగ్ధం



అక్షర విజేత కల్లూరు
కల్లూరు మెయిన్ రోడ్ లో తెల్లవారుజామున సుమారుగా 5 గంటలకు అగ్ని ప్రమాదం జరిగి ప్రముఖ ఫ్రూట్ షాపు యజమాని అయిన షేక్ నసీర్ పాషా షాపు పూర్తిగా దగ్ధమైంది ఇది తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ గారు హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని జరిగిన విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారికి ఫోన్ ద్వారా చేరవేయడం జరిగింది. జరిగిన నష్టం భారీగానే ఉంది ఫ్రూట్ షాప్ లో చాలా రకాల ఫ్రూట్స్ అరటి గెలలు ఆపిల్స్, దానిమ్మ, పుచ్చకాయలు, ద్రాక్ష, పుచ్చకాయలు, కర్బూజా, మొదలగు రకాలైన పండ్లు పూర్తిగా దగ్ధమైనవి. ఈ విషయాన్ని గమనించిన దయానంద్ గారు బాధితులకి అన్ని విధాలా న్యాయం చేకూరుస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. పండ్ల వ్యాపారులైన యజమానులు షేక్ నషీర్ భాషా గారిని నెహ్రూ గారిని ఆకుల ప్రసాద్ గారిని ప్రమాద వివరాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్ర రావు గారు మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.





# జాతీయ మయూరి పురస్కారాన్ని పొందిన బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణ చారి



అక్షరవిజేత, ముస్తాబాద్
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణా చారి కి వాస్తు జ్యోతిష్య రంగం లో గత 30 సంవత్సరాలుగా వారు చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక వారు జాతీయ మయూరి ఉగాది పురస్కారాన్ని విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణా చారి కి వాస్తు జ్యోతిష్య రంగం లో గత 30 సంవత్సరాలుగా వారు చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక వారు జాతీయ మయూరి ఉగాది పురస్కారాన్ని హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో పురస్కారం అందజేశారు .
ఈ కార్యక్రమానికి సరస్వతి ఉపాసకులు శ్రీ దైవజ్ఞ శర్మ ,
బ్రహ్మశ్రీ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్,
బ్రహ్మశ్రీ మానేపల్లి సుబ్రహ్మణ్య
బ్రహ్మశ్రీ డా . ఎస్ .అనిల్ కుమార్ శర్మ,
శ్రీ డా . రంగిశెట్టి రామేశ్,
బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్, బ్రహ్మశ్రీ వలబోజు మోహన్ రావు ,
డా.వంగాల శాంతి కృష్ణ ప్రముఖులు పాల్గొన్నారు .

# పార్టీ విడచి వెళ్లిన వారు వారి స్వార్థం కోసం వెళ్లారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో కలిసిన వారందరూ పార్టీకి నష్టం చేకూర్చే వారేనని, స్వార్థం కోసం, కాంట్రాక్టుల కోసం, మట్టి దందా చేసేవారు మాత్రమే టిఆర్ఎస్ పార్టీని విడిచి వెళ్లారని, ప్రతి గ్రామం నుండి ఇద్దరు ముగ్గురు వెళ్లారని వారు పోతే పార్టీకి వచ్చే నష్టమేం లేదని టిఆర్ఎస్ పార్టీ నిజమైన కార్యకర్తలు ఎవరు పార్టీని విడిచి వెళ్లలేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల రిత్య పార్టీలు మారేవారు చాలామంది ఉంటారు వారి వారి అవసరాల కోసం రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని ఆమె తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని, పార్టీకి నష్టం కలిగించే పనులు చేయబోనని, కొంతమంది స్వలాభం కోసం పార్టీలు మారుస్తున్నారని అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆమె అన్నారు. ఈరోజు జరిగే పార్టీ విజయ సంకల్ప సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారని, ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గలకు సంబంధించిన ఈ సభలో ఇద్దరు ఎంపీ అభ్యర్థుల విజయం కోసం కేసీఆర్ మాట్లాడుతారని, అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలను సన్నద్ధం చేస్తారని ఆమె తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి 25 వేల మంది కార్యకర్తలు పార్టీ నాయకులు ఈ సభలో పాల్గొంటారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్కు వ్యతిరేకత వల్ల కొంత నష్టపోయిన మాట వాస్తవమేనని, ఎలక్షన్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందని, రైతు బీమా ఇవ్వలేదు, రైతుకు రుణమాఫీ ఇప్పటివరకు ఇవ్వలేదని, ఆరు గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని , రైతుల పంటలు ఒక పక్కన ఎండిపోతుంటే ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు గానీ నియోజకవర్గ ఇన్చార్జిలు గాని ఆ పక్కన వెళ్లి పంటలను చూసిన పాపాన పోలేరని , పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 25000 ఇవ్వాలని, వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, దుర్గాప్ప గారి సత్యం గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్






# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ను ఓడించాలి

**-డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.**

**-సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం.**

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

కేసీఆర్ హాయంలో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బీడు భూములకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురంలోని పద్మశాలి భవన్ లో జరిగిన పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.వనపర్తి జిల్లాను సస్యశ్యామలం చేసే గణప సముద్రం,బుద్దారం రిజర్వాయర్లను ప్రారంభించిన ఘనత కేసిఆర్ దేనన్నారు.ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రాజెక్టు పనులు తక్షణమే పూర్తి చేసి, వచ్చే సీజన్ లో సాగునీరు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందని అన్నారు.

**హామీలను విస్మరించిన కాంగ్రెస్ ను ఓడించాలి: డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు.రాష్ట్రంలో కరువు వచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వ స్పందించడం లేదన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు,కళ్యాణ లక్ష్మి కింద ఆడ బిడ్డలకు తులం బంగారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.స్థానికేతరుడైన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి



గతంలోఎంపీ,ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. భారాస ఎంపీగా గెలిచి, కుమారుడు ఎంపీ టికెట్ కోసం పార్టీ మారిన పోతుగంటి రాములు వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు.ఎంపీ రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు.ఆయన కుమారుడిని ఈ ప్రాంతం ఎంపీగా గెలిపిస్తే ఏం అభివృద్ధి చేయగలరని ప్రశ్నించారు.అధికార పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా,బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంఛార్జి అభిలాష్ రావు, సీనియర్ నాయకులు ప్రత్యూష, స్థానిక ఎంపీపీ కృష్ణ నాయక్, జెడ్పీటిసి సామ్య నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీకే మాదిగల మద్దతు

కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం -ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి. ఆనంద్మాదిగ





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

బిజెపి పార్టీకే మాదిగల మద్దతు ఉంటుందని మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ అన్నారు.మంగళవారం వికారాబాద్ పట్టణంలోనీ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో వికారాబాద్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా కన్వీనర్ గుట్టకింది రవి కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా - ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పీ.ఆనంద్ మాదిగ హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో ఎస్సీ లకు అందించిన 15శాతం రిజర్వేషన్లలో మాదిగలకు, 57ఉప కులాలకి దక్కట్లేదు అని అందుకు అనేకా కమిషన్ల ఆధారాలు ఉన్నాయని ఎస్సీ రిజర్వేషన్ల ఏ బి సి డి వర్గీకరణ కై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాలుగా పోరాటం %బ%చేస్తున్న గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని 70సం రాలు పరిపాలించిన కాంగ్రెస్ కనీసం మా బాధను అవేదనను చూడలేదని,తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎంఎల్ఏ సీట్ల కేటాయింపు విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసింది ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో ఎస్సీలకు 3ఎంపీ స్థానాలు వుంటే ఆ స్థానాల్లో కూడా తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా మాదిగలను యివ్వకుండ అణచివేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా బుద్ధి చెపుతమని హెచ్చరించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు అండగా ఉంటా అని చెప్పి వర్గీకరణ విషయాన్ని ముందుకు తీసుకెళ్ళి సుప్రీం కోర్టులో 7గురితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసి వర్గీకరణ పై విచారణ జరిపి ముందుకు నడిచిన భారతీయ జనతా పార్టీకి దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అండగా నిలవాలని మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించుకుంటామని అన్నారు. ఆయన కోసం గ్రామ గ్రామాన వికారాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలో ప్రచారం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ పేర్కొన్నారు అందుకోసం నియోజకవర్గస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి ప్రచార కమిటీలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈసారి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వందకు వందశాతం ఎమ్మార్పీఎస్ మద్దతుతో గెలవబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తనేం నర్సింలు మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షుడు జగన్ మాదిగ. ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు గుమ్మడి మల్లేశం మాదిగ. డప్పు జగన్ మాదిగ. మాదిగ మహిళ విభాగం జిల్లా నాయకురాలు పుష్ప రాణి మాదిగ. పద్మమ్మ మాదిగ. జిల్లా విద్యార్థి నాయకులు శ్రీశైలం మాదిగ. నవీన్ మాదిగ. రత్నం మాదిగ. మహిళా నాయకులు లక్ష్మి. అనంతమ్మ మాదిగ. వివిధ మండలాల ఇంఛార్జిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలు:.సిఐటియు

అక్షర విజేత జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

సంఘటిత,అసంఘతరంగంలో ఉన్న కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి పోరాటాలు చేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి అన్నారు మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన గద్వాల మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరుయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటిత రంగం అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని కనీస వేతనాల కోసం పని ప్రదేశాల మౌలిక సదుపాయాల కోసం అధికార వేధింపులకు వ్యతిరేకంగా వారి ఉద్యోగ భద్రత కోసం కార్మికులు సంఘటితంగా ఉండి ఐక్యంగా పోరాటాలు చేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు కార్మిక వర్గాన్ని సంఘటితం కాకుండా ప్రభుత్వాలు కులాల పేరుతో మతాల పేరుతో ప్రాంతాల పేరుతో వారిని వేరుపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గం, పాలకులు చేసే ఈ విచ్ఛిన్నకర విధానాలను అర్థం చేసుకొని కార్మిక వర్గ పోరాటాలలో ముందు నిలవాలని కోరారు కార్మిక వర్గం ఐక్యంగా ఉంటే పాలకుల ఆటలు సాగవు అని అందుకే ప్రజల మధ్య వివిధ రకాల విభేదాలు సృష్టించి కార్మిక వర్గ పోరాటాలను అణచివేస్తున్నారని అన్నారు కార్మిక వర్గం తాను కష్టపడి సృష్టించిన సంపదపై హక్కును కోల్పోతున్నదని, సంపాదన సృష్టించిన కార్మిక వర్గానికి ఆ ప్రతిఫలాలు దక్కకుండా ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు దేశంలోని సహజ వనరులను ధారా దత్తం చేస్తున్నారని విమర్శించారు కేంద్ర రాష్ట్ర




ప్రభుత్వాలు చేసే కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు అనంతరం గద్వాల మండల కమిటీని 22 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా రాజేష్ ప్రధాన కార్యదర్శిగా ఉప్పేర్ నరసింహ ఉపాధ్యక్షులుగా మోహనదేవి పద్మ బాలరాజ్ నరేష్ విష్ణు సహాయ కార్యదర్శులుగా భాగ్య మాధమ్మ పద్మ రామకృష్ణ కోశాధికారిగా తిమ్మప్ప మరో 10 మందిని కమిటీ సభ్యులుగా మొత్తం 22 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో వెంకటరామయ్య బాలు వెంకటన్న తదితరులు పాల్గొన్నారు

ఉప్పేర్ నర్సింహా మండల కార్యదర్శి.

# శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో

## భద్రాచల కల్యాణరాముని కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :-

భద్రాచల దేవస్తానంలో జరిగే సీతారాముల కళ్యాణ బ్రహ్మోత్సవాల సంబంధించిన కర పత్రాలను, గోడ పత్రికలను శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాడు కృష్ణాలయంలోని రామాలయంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూభద్రాచలంలో ఈనెల 17నుండి మొదలుకొని 23వరకు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరుగుతుందన్నారు. భద్రాచల దేవస్థానం రామరాజు రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు గుర్తించి భద్రాచలంలో జరిగే ప్రతి కార్యక్రమంలో కూడా రామకోటి సంస్థకు చోటు కల్పించడం, రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నాడు. గోటి తలంబ్రాల కార్యక్రమం కూడా అద్భుతంగా నిర్వహించినందుకు భద్రాచల దేవస్థానం ఘనంగా సన్మానించడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్రం, దూబకుంట మెట్రాములు, ఉప్పల వెంకటేష్, అత్తెల్లి లక్ష్మయ్య, దూబకుంట ప్రభాకర్, పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



అక్షర విజేత వనపర్తి:

త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి త్రైత సిద్ధాంత భగవద్గీత ఇందు సాంప్రదాయాలు గ్రంథాలు అందించి వివరించి తదుపరి కాలసూచి ఆవిష్కరించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ గ్రంథాలు ఎంతో గొప్పది అని దైవ జ్ఞానం ఉన్నవని ఇవి చదవడం వలన మానవుడు కర్మ నుండి బయటపడవచ్చు అని పేర్కొన్నారు అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్ లను పలువురికి వితరణ చేయడం జరిగింది వనపర్తి మద్దిగట్ల పెబ్బేరు కమిటీల సభ్యులు పాల్గొన్నారు సభ్యులు మాట్లాడుతూ శ్రీ ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరులు స్వామి రచించిన జ్ఞాన తెలుగు కాలసూచికట్లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలు అర్థమయ్యే విధంగా రూపొందించడం జరిగింది అన్నారు

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు.

అక్షర విజేత తల్లాడ:

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన అంబేద్కర్ 133వ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్క కార్మికుడికి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హమాలీ కార్మికుల అన్నారుగూడెం ముఠామేస్త్రి గొడ్ల కిసింది అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జయంతి వేడుకలకు తమ కార్మికులు ఆర్థిక సాయంతో పాటు నిత్యం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క హమాలి కార్మికుడికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వీటన్నిటికీ ఆర్థికంగా సహకరించిన హమాలి కార్మికులతో పాటు ముఠామేస్త్రి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు.. జి.బాబు, ఇ. బాబు సూరి, రంగ,నరసింహారావు, జన్ని , యాకోబు,లక్ష్మయ్య, రాములు, కృష్ణ, ప్రసాద్,నరేష్ ఇ.నాగేశ్వరరావు అబ్బాసు, మనోజ్,సంజీవరావు చిన్న నరసింహారావు తిరుపతిరావు కె.వెంకటి, జి.రవి, జనార్ధన్ ఇసనపల్లి వెంకటి, ఇసనపల్లి లోకయ్య, ఇసనపల్లి బాబు రాకేష్,పాపారావు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్

SUBSCRIBE ENABLE NOTIFICATION

# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం సేకరణ





**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యంమును సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. పరిగి మండల కేంద్రంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 2023-24 యాసంగి సీజన్ లో రైతుల నుండి ధాన్యాన్ని సేకరించేందుకు కొనుగోలుకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వరి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలతో పాటు తూకం మిషన్లు, టార్పాలిన్స్ , గన్ని బ్యాగులు, తేమ మీటర్స్, ప్యాడి క్లీనర్స్, లైటింగ్ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధించిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం టెంట్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిసిఎంఎస్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి, వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర, పరిగి తహసిల్దార్ ఆనంద్ రావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.అనంతరం పరిగి పట్టణ కేంద్రంలోని ఖేల్ ఇండియా సెంటర్ లో ఈవీఎం, వివి ప్యాట్స్ సాంగ్ రూమును సందర్శించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. తదనంతరం నస్కల్ గ్రామంలోని మంచినీటి సరఫరా పై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ప్రజలకు నేటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం గ్రామంలో మంచినీటిని సరఫరా చేస్తున్న బావిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే గ్రామంలో అందుబాటులో ఉన్న బోర్లు, చేతి పంపుల మరమ్మత్తులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి

### ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



అక్షరవిజేత,చారకొండ:

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని ఎంపీడీవో ఎండీ ఇస్సాకు హుస్సేన్ అన్నారు. మంగళవారం చారకొండ మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మాస్టర్ రూల్ దినసరి కూలీల హాజరు పరిశీలించారు.ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని అధికారులకు తెలియపరిచారు.వేసవికాలం సందర్భంగా కూలీలకు వడ దెబ్బ తగలకుండా ఉదయం త్వరగా పనికి వచ్చి వెళ్లాలని,తగు జాగ్రత్తలు కూలీలకు తెలియపరిచారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# ఓటర్ జాబితా నమోదులో ఉన్న పెండింగ్ ఫార్మ్స్ 25 లోపు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఓటరు జాబితా నమోదు లో పెండింగ్ ఫార్మ్స్ అన్ని ఈ నెల 25 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం టెలి కాన్ఫరెన్సు ద్వార జిల్లా లో నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ జిల్లా లో పార్లమెంటు ఎన్నికల సంద ర్భంగా ఓటరు జాబితా ను తప్పులు లేని జాబితా గా రూపొందించాలని, పెండింగ్ లో ఉన్న ఫార్మ్స్ అన్ని క్లియర్ చేయాలనీ ఆదేశించారు. ఈ నెల 18 న నామి నేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్నందున జిల్లా లో ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలు ఒక టీమ్ 8 గంటల చొప్పున 24 గంటలు పని చేసే విదంగా చూడాల ని, జిల్లా లో ఉండే చెక్ పోస్టులను పూర్తి స్థాయి లో చెక్ చేసేందుకు సిబ్బంది డ్యూటీ లో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, అసెంబ్లీ ఎన్నికల మదిరిగానే పార్లమెంట్ ఎన్నికలు ఎక్కడ ఏ సమస్య రాకుండా ఎన్నికల నిర్వహణ జరగాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వారిగా ఏ ఆర్ ఓ లతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో ధాన్యము కొనుగోళ్ళ లో వేగం పెంచాలని, మిల్లర్లు జాప్యం లేకుండా సి ఏం ఆర్ దాన్యాన్ని కొనుగోలు చేయాలనీ,దాన్యం రవాణా ,డెలివరీ జరగాలన్నారు. మిల్లింగ్ కెపాసిటి ని బట్టి కొనుగోలు జరగాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని , డి ఏం, డి ఎస్ ఓ , తహసిల్దార్లు ప్రతి మిల్లును నిరంతరం పర్యవెక్షించాలని అన్నారు. టెలి కాన్ఫరెన్సు లో స్తానిక సంస్తల అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, ఆర్ డి ఓ లు వాసు చంద్ర, శ్రీనివాస్ రావు , డి ఎస్ ఓ సంబంధిత అధికారులు ఉన్నారు.

# వీర హనుమాన్ దేవాలయంలోసీతారాములకు ఘనంగామంగళ స్నానం.

### సీతారాములకు మంగళ స్నానం చేయించిన నారన్న రామ్మోహన్ రెడ్డి దంపతులు









అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజ్ పూర్ గ్రామంలోని వీర హనుమాన్ దేవాలయంలో నారన్న రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారాములకు మంగళ స్నానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం శ్రీరామనవమి ముందు రోజు సీతారాములకు మంగళ స్నానం చేయించే కార్యక్రమం కొన్ని సంవత్సరాలుగా అన్నవాయితీగా వస్తున్నది కావున ఈ సంవత్సరం రామ్మోహన్ రెడ్డి దంపతులకు ఈ అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, గౌరమ్మ వెంకటరెడ్డి, కుంట సత్యం ముదిరాజ్, నరేష్ రెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో నేను భాగస్వామ్యం అయినందుకు చాలా ఆనంద పడుతున్నాను. అదేవిధంగా పూర్వజన్మ సుకృతం అని కూడా అనుకుంటున్నాను ఎంతో మందికి ఇలాంటి అవకాశం రాదు నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సంతోషంగా చూడాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో రావికంటి అభిలాష్, బాపిరాజు ,అంతని నర్సింహులు ,కిషన్ ,ప్రభాకర్ రాజు ,ప్రవీణ్ 'సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



అక్షర విజేత సిద్దిపేట్

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) ( ఏ )నుండి ( ఎఫ్) మరియు 22 (2) ఏ %ఢ% ( బి %ఢ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం ఏప్రిల్ 18 తేదీ ఉదయం 6:00 నుండి మే 3 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: ఏప్రిల్ 4 ఉదయం 6 గంటల నుండి తేదీ: ఏప్రిల్ 18 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి ఏ 45 డి డిబి ఏ 65 డిబి ఏ 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %ఢ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపిసి సెక్షన్ 70(ఏ), 70( బి ) 70 సి, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# అనుమతులు లేకుండా నల్లమట్టి ని తరలిస్తున్న వారిపై సుమోటో కేసు

## ఎస్సై అబ్దుల్ రహీం

అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలంలోని బల్వంతపూర్ గ్రామ శివారులో చెరువు నుండి నల్లమట్టి ని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తీస్తున్న భారతపు శేఖర్ మరియు ఎనిమిది టిప్పర్ల ఓనర్ మరియు డ్రైవర్ ల పైన సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.





# విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

బెల్లంపల్లి ఏరియా ఖైరిగురా ఓపెన్ కాస్ట్ లో ఇన్ పుట్ క్రషర్ లో అవినీతి జరుగుతుందని ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షుడు రాజమౌళి, ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం లోని గోలేటి యూనియన్ కార్యాలయంలో వారు మాట్లాడారు. కాంట్రాక్టర్ చేయాల్సిన పనులను సింగరేణి కార్మికులతో చేయిస్తున్నారని ఆరోపించారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు






# రోడ్డు ప్రమాదాలను నివారించాలి - జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**-మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై నిఘా పెట్టాలి**

**-రోడ్ల పక్కన ఉన్న బెల్టు షాపులను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ గత మూడు సంవత్సరాలుగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న 16 బ్లాక్ స్పాట్స్ ను ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ప్రమాదాలు జరగడానికి కారణాలను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్సలు అందించేందుకు వీలుగా అంబులెన్స్ సౌకర్యం, పరిసర ప్రాంతాల్లోని దవఖానాల్లో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారిపై నిఘాను పెంచాలని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయినట్లయితే కేసులు నమోదు చేసి వారి లైసెన్స్ ను తప్పనిసరిగా రద్దు చేసేలా ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రోడ్ల పక్కన ఉన్న బెల్ట్ షాపులను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ , రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివిధ వాహనాల తో పాటు పాఠశాలల్లో అద్దెకు తీసుకొని నడిపిస్తున్న బస్సుల ఫిట్నెస్, డ్రైవర్ లైసెన్సులను తనిఖీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

పట్టణ, మున్సిపల్ కేంద్రాల్లో పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారని, పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ నిమిత్తం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పాలపరమైన మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కూడళ్ళల్లో సీసీ కెమెరాలు, సూచిక బోర్డుల ఏర్పాటుకు కావలసిన నిధులకై ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.రహదారుల్లో బ్రిడ్జిలను గుర్తించే విధంగా రేడియంతో కూడిన సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బ్లింకర్స్ వంటివి ఎప్పటికప్పుడు సరి చూసుకున్నట్లయితే కొద్ది మేరకైనా ప్రమాదాలు నివారించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు.రోడ్ల పైన రైతులు తాము పండించిన పంటలను నూర్పిల్లు (కల్లాలు) చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇట్టి ప్రమాదాలపై కూడా రైతుల్లో అవగాహన కల్పించి కల్లాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్ల మరమ్మతులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, డి ఎం హెచ్ ఓ పల్వన్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఇంజనీర్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన దాసరి నిర్మల



అక్షర విజేత మందమర్రి

పట్టణానికి చెందిన దాసరి నిర్మల . చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమె గతంలో ఎమ్మార్పీఎస్ లో జిల్లా కన్వీనర్ గా పనిచేసి పట్టణ మహిళా నాయకురాలుగా అనంతరం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెన్నూరు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితురాలాయి కాంగ్రెస్లో చేరినట్లు ఆమె పేర్కొన్నారు రాబోయే ఎన్నికల్లో పెద్దపెల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆమెకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రజల ప్రభుత్వం అయినా కాంగ్రెస్ పార్టీపై బిజెపి ది దుష్ప్రచారమే పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



అక్షర విజేత,చొప్పదండిబీ

చొప్పదండి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బిజెపి మేనిఫెస్టో, బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీ పై చేసే దుష్ప్రచార పై పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ బీజేపీ మేనిఫెస్టో ఎలా ఉందంటే బాగా అప్పులు చేసిన వారు అప్పులు ఇచ్చే వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక ఒక చెల్లని బ్లాంక్ చెక్కు ఇచ్చి అప్పటి మందం తప్పించుకున్నట్లు ఈ బిజెపి మేనిఫెస్టో ఉన్నది అని అన్నారు దీనిలో ఒకటి ఇంటింటికి పైప్లైన్ ద్వారా గ్యాస్ ఇది మన దేశంలో సాధ్యమా? ఎందుకంటే ఎప్పుడు ఏ కాంట్రాక్టర్ వచ్చి ఎక్కడ తవ్వుతాడో తెలవదురెండవది 20 లక్షల ముద్ర లోన్ ఇంతవరకు ముద్ర లోన్లు ఏ షూరిటీ లేకుండా ఎంతమందికి ఇచ్చారు లెక్క చెప్పాల అని ఒకే దేశం ఒకే ఎన్నిక గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు ఎందుకు ప్రయత్నించలేదు మళ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇదో ఒక డ్రామా ఆడుతున్నారు మరొకటి 70 సంవత్సరాలు దాటిన వారికి ఐదు లక్షల రూపాయలు బీమా మన భారతదేశ మానవుల ఆయుష్ 70 దాటి లేదు మరి పథకం దేనికొరకు తీసుకొచ్చినట్టు వాళ్ళు ఉండేది లేదు మనం ఇచ్చేది లేదు అన్న చందనమేగావందేమాతరం ట్రైన్ ఒక గేదెకు గుద్దుతే ఇంజన్ మొత్తం తుక్కుతుక్కు మళ్ళీ దాన్ని ఏమో తీసుకొస్తారటయూనిఫామ్ కోడ్ 10 సంవత్సరాలలో చేయంది ఇప్పుడు మళ్ళీ గెలిపిస్తే చేస్తారాఇక కాంగ్రెస్ పై దుష్ప్రచారం బండి సంజయ్ మీరు గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్నారు నువ్వు ఐదు సంవత్సరాల నుంచి ఎంపీగా ఉన్నావు కరీంనగర్లో మీరు ఏమి అభివృద్ధి చేశారు చెప్పుకోవడానికి ఏం లేక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తలేదని చూపిస్తూ ఓట్లు దండుకోవడానికి చూస్తున్న ఒక చేతగాని నాయకుడివి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు మాత్రమే అవుతుంది మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పుకొని ఓట్లు ఆడుకోండి సిగ్గులేని బండి సంజయ్ఈ సందర్భంగా చొప్పదండి మండల పట్టణ ప్రజలందరికీ మనవి మా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు వచ్చిన వారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి అని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడానికి మీ వంతు ఆశీర్వాదం మాకు ఉండాలనిపట్టణ అధ్యక్షులు ముద్దంతిరుపతి గౌడ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప మండల ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్ పట్టణ ఉపాధ్యక్షుడు నిట్టు వేణు సీనియర్ నాయకులు రాములు, నిజానపురం చందు కనుమల రాజశేఖర్ పట్టణ మైనారిటీ అధ్యక్షులు వలి ఖాన్ బొడిగె తిరుపతి కళ్యాణపు శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ కల్లపల్లి కనకయ్య నూనె చందు చిల్లశంకర్ దోస కైలాసం తోడేటి విద్యాసాగర్ నూనె శేఖర్ పాల్గొన్నారు

# మైనంపల్లిలో భారాస పార్టీ ఖాళీ



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామ పంచాయ తీ పరిధిలోని బ్రిడ్జి తండా కు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు.మాజీ వార్డు సభ్యులు బాలాజీ, లచ్చీరాం,బాగు,బధ్య, స్వామీ మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో. కార్యకర్తలు, యువకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి బలపరిచిన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కు అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ రాహూల్ గాంధీ కు మద్దతుగా నిలబడదాం అని పార్టీ కుటుంబ శ్రేణులకు దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెణుధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రుక్మా రెడ్డి,మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు శంసిర్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ సీత్య, మాజీ సర్పంచులు శ్రీను,అంజయ్య, పాండు,యాదయ్య, యువకులు శ్రీను,మకట్ లాల్, పులిజల వెంకటయ్య బద్య,శ్రీకాంత్, బద్దు, చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

# చేనేత రంగాన్ని కాపాడండి - కాటన్ ని ప్రోత్సహించండి

## అతిథుల సన్మానానికి కాటన్ టవల్స్ లేదా పెన్నులు పుస్తకాలు ఇవ్వండి-మంత్రి పొన్నం ప్రభాకర్



అక్షరవిజేత,చొప్పదండిబీ

తెలంగాణ చేనేత రంగాన్ని కాపాడడానికి మీరు ఎప్పుడైనా అతిథులకు పెద్దలకు మర్యాద చేయాలనుకుంటే కాటన్ టవల్స్ తో చేయండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారుదానివలనఅటు చేనేత వాళ్ళని ప్రోత్సహించినట్టు అవుతుంది కాటన్ టవల్స్ ఉపయోగకరంగా కూడా ఉంటాయి అని అన్నారుఅలాగే అతిథుల సన్మానానికి పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు పెన్నులు ఇవ్వండి.. మీరు ఇప్పుడు తెచ్చే శాలువలు కప్పుకోకుంటే మిమ్మల్ని అ మర్యాద పరిచ్చినట్టు.. కప్పుకుంటే ఇది ఎందుకు పనికి రాదు. శాలువా దాదాపు ప్లాస్టిక్ తో సమానం ఇవి ఎవరికి ఉపయోగపడవు.అదే మీరు వచ్చేటప్పుడుటవల్స్ కాని పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు పెన్నులు నాకే కాదు ఎవరి దగ్గరకు వెళ్లిన మంత్రుల దగ్గరకు వెళ్లిన ఇవే ఇవ్వండి అని అన్నారు శాలువాలు మన దగ్గర తయారయ్యేవి కాదు దయచేసి కాటన్ ని ప్రోత్సహిద్దామని అన్నారు దాని వలన చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుంది అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది అని మాట్లాడారు

# మొబైల్ చోరీ..



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ గోకుల్ చాట్ లో సోమవారం రాత్రి మొబైల్ చోరీ జరిగింది. కాగజ్నగర్ కు చెందిన ప్రసాద్ తన మొబైల్ ను టేబుల్ పై పెట్టి మరిచిపోయాడు. అది గమనించిన ఇద్దరు వ్యక్తులు మొబైల్ ను చాకచక్యంగా తీసుకుని అక్కడి నుండి జారుకున్నారు. ఇదంతా సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాదితుడు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు వారిని ఎవరైన గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించగలరని కోరారు

# స్కూల్ వ్యాన్ ఢీకొని చిన్నారి అరిబా మృతి



అక్షర విజేత మల్యాల కొండగట్టు

స్కూల్ వ్యాన్ కింద పడి ఏడాదిన్నర అరిబా (18 నెలల) చిన్నారి మృతి అన్న ను స్కూల్ కు ఎక్కించాడానికి వెళ్తుండగా వ్యాన్ వద్దకు వెళ్లి వ్యాన్ కింద కింద పడడంతో మృతి గ్రామంలో విషాదం చోటు చేసుకుందిమల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన ఎండి హసీనా మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో కొడుకు సాజిత్ ను సరస్వతి విద్యానికేతన్ స్కూల్ బస్సు టీఎస్ 21 టి 4012 రాగా ఎక్కించి సమయంలో హసీనా కూతురు ఎండి అరిబా స్కూల్ బస్సు ముందు వైపు రాగా బస్సు డ్రైవర్ గమనించక బస్సును ముందుకు పోనించడంతో అరిబా తలపై టైరు ఎక్కడంతో తలకు తీవ్ర గాయలవడంతో జగిత్యాల ఆస్పత్రికి తరలించగా పాప చనిపోయినది అని నిర్ధారించినారు. బస్సు డ్రైవర్ ఎనగందుల రవీందర్(40) తండ్రి శ్రీహరిపాప వచ్చిన విషయం గమనించక స్కూల్ బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి టక్కరి ఇవ్వగా పాప మరణించింది అని తల్లి హసీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అబ్దుల్ రహీం తెలిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్

# మల్కాజిగిరి పార్లమెంటరీ అభివృద్ధికి కట్టుబడి ఉంటా : ఈటెల

## బీజేపీలో చేరిన నిజాంపేట్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు





అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఒకటో డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు దంపతులు మరియు వందలాది మంది కార్యకర్తలతో భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంటరీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో బాచుపల్లి కెఆర్సిఆర్ కాలనీ నందు భారీ సభలో పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించరు ఈ సందర్భంగా బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటరీ అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రాజకీయ భవిష్యత్తుపై నమ్మకంతో ఈరోజు జాయిన్ అయినా కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావుకు ఇచ్చిన మాటకి కట్టుబడి రాజకీయ భవిష్యత్ కి హామీ ఇస్తున్నామని చెప్పడమే, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిందని, అంతేకాకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం ,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులెత్తేచకుండా ప్రజలకు హామీలు పూర్తి చేయకుండా మోసం చేసిన విధంగానే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలు ఇచ్చి గద్దనెక్కి 66 హామీలు ఇచ్చి అమలు చేయడానికి ఖజానాలో డబ్బులు లేక ప్రజలను నట్టేట మోసం చేయడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కే చెల్లిందని , ప్రస్తుత ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో కాంగ్రెస్ వస్తే ప్రజలకు ఇచ్చిన 66 హామీలను పూర్తి చేస్తామని మాట్లాడడం చూస్తేనే ఆశాస్పదమని, కాబట్టి ప్రజలందరూ మళ్లీ వచ్చేది మోడీ ప్రభుత్వమే కాబట్టి మల్కాజ్గిరి పార్లమెంటరీ 70% అర్బన్ ప్రాంతం కాబట్టి మౌలిక వసతుల కల్పనకు కేంద్రానిధులు ఎక్కువ మొత్తంలో తెచ్చి అభివృద్ధి చేస్తామని, మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో భారతదేశాన్ని ఆర్థిక, వాణిజ్య, సైనిక శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలోనే అగ్రదేశాల సరసన నిలపడం మోడీ ప్రభుత్వానికి ఘనత దక్కుతుందని, అంతేకాకుండా ఐదవ ఆర్థిక వ్యవస్థ దేశంగా మరియు ప్రపంచ దేశాలకి కరోనా టీకాలను అందించిన దేశంగా, ప్రపంచ దేశాలు భారత దేశ దౌత్య సంబంధాల కోసం ఎదురుచూసే విధంగా తయారుచేసిన ఘనత మోడీకే దక్కుతుందని, ఆర్టికల్ 370 రద్దు ,రామ మందిర నిర్మాణం, కాశ్మీర్ సమస్య పరిష్కారం, పాకిస్తాన్ చైనాతో బోర్డర్ సమస్య మరియు ఉగ్రవాద సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్న మోడీ ప్రభుత్వం దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పిన విధంగానే మౌలిక వసతుల కల్పనకు నిధుల కేటాయింపు మల్కాజిగిరిలో బిజెపి అభ్యర్థి గెలుపు ద్వారా సాధ్యం అవుతుందని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మల్కాజిగిరి బిజెపి అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ను గెలిపిస్తే ప్రజల మెచ్చే నాయకుడిగా పనులు చేస్తానని, నీతి నిజాయితీతో పని చేయడమే కాదు మా మల్కాజిగిరి ఎంపీ అని కాలార్ ఎగరే చెప్పుకునే విధంగా ఉంటానని, మల్కాజిగిరి అభివృద్ధికి మనసా, వాచా కర్మణా కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా ఇంచార్జ్ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భరత్ సింహారెడ్డి, కూకట్పల్లి అసెంబ్లీ కాంతారావు, రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, దుండిగల్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ ఆంజనేయులు, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, సుమన్ రావు, కళ్యాణ్ చక్రవర్తి, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ, నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, బిజెపి నాయకులు వివిధ కాలనీల అధ్యక్షులు కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల కృష్ణ రెడ్డి ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



అక్షరవిజేత, దేవరకొండ


నల్గొండ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ నేడు దేవరకొండ పట్టణం లోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇంత త్వరగా రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం గురించి మాట్లాడుకోవాల్సి రావటం బాధాకరం అని అన్నారు.ఎర్రటి ఎండల్లోనూ కేసీఆర్ రైతుల కోసం బయటకు వచ్చి నేనున్నా అని వారికి భరోసా ఇస్తున్నారు అని రాజకీయ లబ్ధి కోసమే లక్షల ఎకరాల పంట పొలాలను కాంగ్రెస్ ఎండబెట్టింది. కేసీఆర్ ను బద్నాం చేయాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ%% పంటలు ఎండబెట్టి రైతుల పొట్ట కొడుతోంది అని అన్నారు.డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల కోడ్ తో రేవంత్ రెడ్డి పాలన అధికారం నా చేతిలో లేదు అంటున్నాడు. ఆయనకు ఉన్న అవగాహన అది. అందుకే ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే రైతు హామీలపైన మేము ప్రభుత్వాన్ని ప్రశ్నించాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు స్పష్టంగా చెప్పండి.500 రూపాయల బోనస్ తో పాటు, రైతుల పంట నష్టానికి ఎకరానికి రూ. 25 వేల రూపాయలు ఇవ్వాలి అని అన్నారు .అదే విదంగా వరి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ . యాసంగి సీజన్‌లో రైతులు పండించిన వరి పంట కోతకు వచ్చింది, బోనస్ పై ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు అని అన్నారు . మరోవైపు ఇప్పటికీ అందని పంట పెట్టుబడి సాయం తో రైతులు సతమత మౌతున్నారు అని అన్నారు . అదే విదంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చెయ్యకుండా మల్లి ఎన్నికల్లో ఓట్లకోసం కాంగ్రెస్ నాయకులూ వస్తున్నారు వారి మాటలను ప్రజలు నమ్మొద్దని అని అన్నారు . నల్గొండ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని అన్నారు

# నేడు మరికల్ లో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు.

## హనుమాన్ వాడ,మాధవరం రోడ్డు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు

అక్షర విజేత: మరికల్ /ధన్వాడ:

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో నేడు శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ వాడలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, మాధవరం రోడ్డుకు గల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీరామనవమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల పండుగగా జరిగే శ్రీరామ కళ్యాణోత్సవాన్ని తిలకించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.మాధవరం రోడ్డు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర శ్రీరామనవమి సందర్భంగా




భక్తులకు అన్నదానం అన్నదాతలు లంబాడి రాములు, చాకలి బుచ్చన్న, నిర్వహించడం జరుగుతుం దని, అదేవిధంగా నిర్వాహకులుగా, ఆర్.అశోక్, జి.మల్లేష్, జె.వెంకటేష్,ఆర్.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బీజేపీ ప్రచారంలో ఎంపీ అరవింద్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని 35వ డివిజన్ పరిధిలో గల హమాల్ వాడి ప్రాంతంలో మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం కొనసాగుతుందని అన్నారు. ఎక్కడ చూసినా ప్రజలు సుస్థిర పాలన కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, అదేవిధంగా దేశంలో రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. త్వరలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలబోతుందని, ఆగస్టు తర్వాత రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు అందిస్తానని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందా, ఊడుతుందా తెలియని కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి కి ఆగస్టు తర్వాత రైతుబంధు ఇస్తానని అనడం సిగ్గుచేటు అన్నారు.

# నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య వికారాబాద్ జిల్లా నేషనల్ కాంగ్రెస్ వర్కస్ కమిటీ జిల్లా జిల్లా అధ్యక్షునిగా ఎంపిక అయ్యారు. మంగళవారం వికారాబాద్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగాను నిస్వార్థపరంగాను సమన్యాయముతో నేను పని చేస్తాననీ ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మర్పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పరి రవీందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంకుసాపూర్ రహదారి బంద్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి అటవిశాఖ చెక్ పోస్ట్ నుంచి అంకుసాపూర్ నర్లపూర్ నందిగాం కోమటిగూడ కామాన వాంకిడి గ్రామాలకు వెళ్లే రహదారిని సాయంత్రం 6 దాటితే ఫారెస్ట్ అధికారులు బంద్ చేస్తున్నారు ఉదయం 6 గంటల వరకు అనుమతి ఇవ్వడం లేదు అంకుసాపూర్ వాంకిడి రహదారి వైపు పులుల ట్రాకింగ్ ఎక్కువగా ఉందని అందువల్ల ఆంక్షలు విధిస్తున్నట్లు కాగజ్ నగర్ ఎస్ఆర్వో రమాదేవి మంగళవారం తెలిపారు




## అక్రమ ఇసుక డంపు పై సిద్దిపేట బెజ్జంకి పోలీసులు దాడులు.



అక్షర విజేత సిద్దిపేట

మంగళవారం మధ్యాహ్నం సమయంలో బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో ఇసుక డంపులు ఉన్నాయని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది మరియు బెజ్జంకి పోలీసులు వెళ్లి తనిఖీలు నిర్వహించగా గ్రామ శివారులో దాదాపు 200 టన్నుల ఇసుకను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు డంపు చేసినారు. డంపులను సీజ్ చేయడం జరిగింది. బెజ్జంకి పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటారు చెప్పారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## గైడ్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో రెబ్బెన గురుకుల విద్యార్థుల ప్రతిభ



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

గైడ్ ఒలంపియాడ్ పరీక్షలో రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల అమ్మాయిల విద్యార్థినిలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. గత నెల నిర్వహించిన ఈ పరీక్షలో 9వ తరగతి చదువుతున్న దొంతుల హర్షిత సామాన్య శాస్త్ర విభాగంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించిందని, 7వ తరగతి చదువుతున్న వైరగడ్ శైలజ సామాన్య శాస్త్ర విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిందని 6వ తరగతి చదువుతున్న డొంగ్లా అలేఖ్య ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో 2వ ర్యాంకు సాధించినదని 6వ తరగతి చదువుతున్న నొగులపల్లి నైనిక గణితంలో జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించిందని తెలిపారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్సిఓ డిసిఓ ల చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్స్, మెమొంటోస్ అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయా సబ్జెక్టు టీచర్లను అధికారులు అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చైతన్యతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కొమురం భీం జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మంగళవారం పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు సిబ్బంది కృషి చేయాలని సూచించారు

# ముదిరాజ్ ల మద్దతు కాంగ్రెస్ కే....

## ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింలు

అక్షర విజేత గజ్వేల్ :-

వర్గల్ : ముదిరాజ్ ల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా బిసి బిడ్డ మీద మధు ముదిరాజ్ పోటీ చేస్తున్న సందర్భంగా వారికి వర్గల్ మండల ముదిరాజ్ సంఘం మద్దతుగా ఉంటుందని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీరాం నర్సింలు అన్నారు.నీలం మధు ముదిరాజ్ ను మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలందరిని కలుపుకుపోతూ బీసీలను ఏకం చేస్తూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయలేదన్నారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిన్న సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో నిర్వహించిన జన జాతర సభలో దొరలకు పెత్తందారులకు కాకుండా బీసీలు సామాన్యులకు కాంగ్రెస్ ఎంపీ టికెట్లు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల చిరకాల సమస్యలపై శాశ్వత పరిష్కార దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసింది అన్నారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముదిరాజుల దశ దిశ మసీదుశలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న జరిగిన మహబూబ్నగర్ జిల్లా నారాయణపేట ఎన్నికల బహిరంగ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా తెలంగాణ జనాభాలో సుమారు 15 శాతం ఉన్న ముదిరాజుల చిరకాల వాంఛ అయినటువంటి బీసీ డీ గ్రూప్ నుంచి బీసీ గ్రూప్ ఏలోకి ముదిరాజ్ కులం మార్చే విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వచ్చే ఆగస్టు 15వ తేదీ లోపు ముదిరాజ్ కులంను బి సి డి గ్రూప్ నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చుతామని మరియు ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి ని శాఖను కేటాయిస్తామని వాగ్దానం చేయడం తో ముదిరాజులకు తగిన న్యాయం చేస్తామని ముదిరాజ్ కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయిస్తామని వారు



తెలియజేస్తూ ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజ్ అభ్యర్థులను మరియు కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించి పార్లమెంటుకు పంపించే బాధ్యత ముదిరాజ్ జాతిపై ఉందని గౌరవ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారనీ అన్నారు.ఈ గొప్ప ప్రస్తుత ప్రభుత్వ వైఖరిని కొనియాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ వారికి మద్దతు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రకటించడం జరిగిందనీ సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గౌరవనీయులు తలారి బిక్షపతి ముదిరాజ్. వర్గల్ గ్రామ కమిటీ అధ్యక్షులు పశువులింగ ముదిరాజ్ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సంఘ సభ్యులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలుపుతూ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. మెదక్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పసుల లింగం ముదిరాజ్, నాగిరెడ్డిపల్లి నరసింహులు ముదిరాజ్, తీగలరాముల ముదిరాజ్, చెన్నైయ్య ముదిరాజ్, నెంటూరి నాగరాజు ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల పునరుద్ధరణకై బిజెపిని ఓడిద్దాం,138 మే-డెను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

ఎన్నో త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోవే ఉపేందర్ పిలుపునిచ్చారు,ఈరోజు 138 మేడేను సంబంధించిన వాల్ పోస్టర్లను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ లోని వ్యవసాయ మార్కెట్ లో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ అమెరికా నగరం హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు,పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తం తలసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసౌమ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని అన్నారు, పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.హమాలి,ఆటో,ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని,సింగరేణి కాంటాక్ట్ కార్మికులను ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని సింగరేణిలో గుర్తింపు పత్రం ఇవ్వాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిపిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి,ఆశ,మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని తగ్గించాలని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో



మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాల ని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేరే ఉత్సవాన్ని ఘనంగా జరుపు కోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు టి దివాకర్,జిల్లా ఉపాధ్యక్షు లు పిడుగు శంకర్, నాయకు లు శ్రీనివాస్,ప్రకాష్, మోహన్ మరియు కొమురక్క తో పాటు తదితరులు పాల్గొన్నారు




## కెసిఆర్ ప్రజాఆశీర్వాద సభకు తరలి వెళ్లిన పటాన్చెరు బిఆర్ఎస్ శ్రేణులు

### జెండా ఊపి కార్ల ర్యాలీ ప్రారంభించిన ఎంఎల్ఏ జిఎంఆర్ -500 కార్లలో బయలుదేరిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

అక్షర విజేత పటాన్చెరు

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆందోల్ నియోజకవర్గం సుల్తాన్పూర్ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు పటాన్చెరు శాసనసభ్యులకు కూడా మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 కార్లలో ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి తరలి వెళ్లారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని ఎంఎల్ఏ జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ జిఎంఆర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అత్యధిక స్థానాలు గెలవడంతో పాటు, మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్

# కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్ల రివ్యూ మీటింగ్

## జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర్

### భక్తులకు ఇబ్బందులు కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి





అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 23 వ తేదీ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా 22 నుండి 24 వ తేదీ వరకు జయంతి ఉత్సవాల నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై కొండగట్టు కార్యాలయంలో అన్ని శాఖలతో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

**అదనపు కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ**

చిన్న హనుమాన్ జయంతికి వచ్చే దీక్ష స్వాములు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునే విధంగా చూడాలని ముఖ్యంగా త్రాగునీరు,వాహనాల రాకపోకలు,ఆంజనేయ స్వామి దర్శనం ప్రసాదాల సూచిక,శానిటైజేషన్,వైద్యం ముఖ్యమైన విషయాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.

**చలివేంద్రాల ఏర్పాటు**

ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో అధిక ప్రాధాన్యత కల్పించాలని,అందుకు ఎక్కువ మొత్తంలో చలివేంద్రాలను భక్తులు వెళ్ళే దారుల వెంబడి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**వాహనాల పార్కింగ్ రాకపోకలు**

ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యంకు 7 వాహన పార్కింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు,వాహనాల రాకపోలు కాలవల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని ఆయా ప్రాంతాలలో నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తూ త్రాగునీటి వసతి కల్పించాలని,మరుగుదొడ్లు శానిటైజేషన్ నిర్వహించాలని,రాత్రి వేళ్ళలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.

**భక్తులకు స్వాములకు దర్శనానికి దారి**

దీక్ష స్వాములకు భక్తులకు మాల ధారణ మంటపం,కేశ ఖండన ప్రాంతాలు,కోనేరు,స్వామి వారి దర్శనానికి,ప్రసాదాలకు వెళ్లే మార్గాలను అర్థమయ్యే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎప్పటికప్పుడు శానిటైజేషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.3 కేశ ఖండన ప్రాంతాలు,125 షవర్లు ఏర్పాటు చేస్తున్నామని నాసర్ కడుక్కోరా తెలిపారు. 50 సిసి టివీలతో పాటు మరో 50 అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**వైద్య సేవలు**

భక్తులకు ఓఆర్ఎస్,ప్రథమ చికిత్స కు సంబంధించిన మందుల ఏర్పాటు చేయనున్నట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు.అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 6 మెడికల్ క్యాంపులను,2 అంబులెన్సులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.పారిశుధ్య పనులకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమాల నిర్వహణ బాధ్యత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి,డిప్యూటి సి.ఈ.ఓ.ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, భక్తులు ప్రసాదం కొనుగోలుకు ఎక్కువ మొత్తంలో కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు.

నిరంతర పారిశుద్ధ్యం నిర్వహించడానికి 380 మంది పారిశుద్ధ్య పనివారిని నియమిస్తున్నామని తెలిపారు.కోనేరులోని నీటినీ శుభ్రపరచాలని తెలిపారు.పోలీస్ కంట్రోల్ రూం,మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి రాత్రి వేళల్లో కాలి నడకన వచ్చే భక్తులకు ముందస్తు జాగ్రత్తలో భాగంగా రేడియం స్టిక్కర్లను అందించడం జరుగుతుందని తెలిపారు.అత్యవసర సమయాల్లో వినియోగించుకోవడానికి 2 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.స్వామి వారి ప్రసాద కౌంటర్లు 12 ఏర్పాటు చేయగా రద్దీ వల్ల కొంత భక్తులు ఇబ్బంది పడగా ప్రస్తుతం మరో మూడు కౌంటర్లు పెంచి 15 కౌంటర్లు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. డిఎస్పి రఘునందన్ మాట్లాడుతూ భద్రతా కారణాల దృశ్య గత హనుమాన్ చిన్న జయంతి కి 40 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రద్దీ పెరిగి అవకాశం ఉండడంతో మరో 50 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మెట్ల దారి గుండా వస్తున్న భక్తులకు భద్రత దృశ్య మెట్ల దారిలో సిసి కెమెరాలను ఏర్పాటు గురించి ఆయన ప్రస్తావించారు.సమావేశంలో ఆర్డిఒ పి.మధుసూధన్,డిఎస్పీ రఘు చందర్,ఆలయ ఈవో ఏ.చంద్ర శేఖర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి. శ్రీధర్,జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్లు,ఆయా మండల తహశీల్దార్లు,ఎంపిడిఓలు,జిల్లా,మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలపడం నరేంద్ర మోడీ తోనే సాధ్యం

## కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



అక్షర విజేత: చిగురుమామిడి:

భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రచారం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్. రాంగోపాల్ రెడ్డి, చిగురుమామిడి మండల కోఆర్డినేటర్ అమరనేని ప్రదీప్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు.ఈ సందర్భంగా రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో పర్యటన చేస్తున్న సందర్భంగా ప్రచారంలో అనేకమంది నరేంద్ర మోడీ కి మా ఓటు అని ప్రజలు అంటున్నారనీ గడిచిన ఐదు సంవత్సరాల్లో నరేంద్ర మోడీ భారత దేశ ప్రజలకు గత ఎన్నికల్లో హామీలు ఇచ్చారో, ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఏ విధమైన హామీలు ఇస్తామని సంకల్ప పథకం ద్వారా నిన్ననే ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు. కానీ ఇవేమీ కూడా గమనించకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోడీ కి బండి సంజయ్ కి వస్తున్న ఆదరణ,ప్రజల మద్దతులను చూసి ఓర్వలేక స్థానిక నాయకులు అర్థరహితంగా మీడియా ద్వారా మాట్లాడడం భారతీయ జనతా పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నమన్నరు. గత రెండు సంవత్సరాలుగా పేదలకు ఉచిత బియ్యం ఇస్తున్నారు మోడీ , నిన్ననే మరో ఐదు సంవత్సరాలు కూడా ఉచిత బియ్యం పథకాన్ని పొడిగించడం జరిగిందనీ తెలిపారు.డిజిటల్ ఇండియా ద్వారా అనేకమందికి ఉపాధి దొరికింది, జన్ ధన్ ఖాతాలు తీయడం ద్వారా ప్రతి పేద మహిళలకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు

చిగురుమామిడి మండల ఎన్నికల కోఆర్డినేటర్ అమరనేని ప్రదీప్ మాట్లాడుతూ భారతదేశాన్ని ఐదవ ఆర్థిక దేశంగా తీసుకుపోవడంలో నరేంద్ర మోడీ ఎంతో ప్రయత్నం చేశారు ఇప్పుడు వచ్చే ఐదేళ్లలో భారతదేశాన్ని మూడవ ఆర్థిక దేశంగా వృద్ధిచేసి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి వారికి మన మండలంలో అత్యధిక ఓట్లు వేసి బండి సంజయ్ గెలుపు ద్వారా మరోసారి మోదీ ని ప్రధానమంత్రి చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,బొమ్మగానీ మధు, బరిగేల రమేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళ రైతు నుంచి బంగారు చైన్ ను లాక్కెళ్లిన చైన్ స్నాచర్స్



అక్షర విజేత, నిజామాబాద్ క్రైం : నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కంజర్ గ్రామంలో మంగళవారం దాన్యం ను రోడ్డుపై ఆరబోసి దానికి కాపాల కాస్తున్న మహిళ రైతు కు చెందిన బంగారు గోలుసును చైన్ స్నాచర్స్ అపహరించుకుపోయారు. కంజర్ గ్రామానీకి చెందిన మహిళ రైతు అరికేల లక్ష్మి అనే కంజర్ – మోపాల్ రహదారిపై దాన్యం ను ఆరోబోసి కాపాలగా ఉంది. అక్కడ ఓంటరిగా ఉన్న లక్ష్మిని చూసి ఎర్ర స్కూటిపై వచ్చిన ఇద్ధరు అగంతకులు అమేను మాటాల్లో దింపి ఓక్క ఉదుటున మెడలొని 3 తులాల బంగారు గోలుసును తెంపుకుని పరారీ అయ్యారు. బోర్గంకు వేళ్లే దారిలో బైక్ పై పరారీ అయిన అగంతకుల కోసం మహిళ రైతులు కేకలు వేస్తు పరిగేత్తిన అప్పటికి ఎండకాలం పట్టపగలు నిర్మానుష్య సమయంలో అగంతకులు బైక్ పై సులువుగా పరారీ అయ్యారు. బాధితురాలు స్థానిక పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో మోపాల్ పోలిస్ లు కేసు నమోదు చేసి గాలిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డి రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజేశ్వర్ కు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువా వేసి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పుడే రాజేశ్వర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. గతంలో ఒకసారి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంగళవారం అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డి రాజేశ్వర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ తనను గల్లీ కౌన్సిలర్ మొదలుకొని ఎమ్మెల్సీగా , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా, ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశాలు ఇచ్చిందని తనకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీ లోకి తిరిగి రావడం ఆనందాన్నిచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# జిజిహెచ్ లో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు, అటెండర్స్ కి ప్రతి అంతస్తులో మంచి నీటి సౌక ర్యం కల్పించడం జరిగింద న్నారు. మంగళవారం నిజామా బాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసి విలేకరులతో ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో రోగులకు వారి సహాయకులకు తాగు నీటికి ఇబ్బంది సమస్య లేకుండా ఈ ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పా టు చేశామని తెలిపారు. రోగు లు మంచినీటి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్ట ర్ నాగేశ్వరావు, డాక్టర్ బాల్ రాజ్, డాక్టర్ నరేంద్రకుమార్, డాక్టర్ కిరణ్, డాక్టర్ కమ్రాన్, డాక్టర్ హరీష్, డాక్టర్ సుజాత, డాక్టర్ స్వాతి, ఆఫీసు సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసమే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:

ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు, బడుల అభివృద్ధిలో ‘అమ్మ’ లను భాగస్వాములను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో మహేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన గ్రామ సమాఖ్య అధ్యక్షులు, పాఠశాలల హెచ్ఎంలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ‘అమ్మ’ ఆదర్శ పాఠశాల కమిటీల విధివిధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీలు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తీర్మానాలు చేసి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించడంతో పాటు మధ్యాహ్న భోజనం నిర్వహణ, పాఠశాలకు ప్రభుత్వ పరంగా మంజూరైన నిధులు నిర్వహణ కూడా చూస్తారన్నారు. ఇక నుంచి పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులు అన్నీ ‘అమ్మ’ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే జరుగుతాయని చెప్పారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్



# రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## ... ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు

## ... రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్ర సింగ్ చౌహాన్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : యాసంగి సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలలో ప్రభుత్వపరంగా నెలకొల్పిన కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో ఇప్పటికే 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయడం జరిగిందని, ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం అయ్యారు. అనంతరం గుండారం గ్రామంలోని జై గణేష్ ప్యాడి ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్(రైస్ మిల్)ను సందర్శించి, ధాన్యం మర పడుతున్న తీరును, స్టాక్ నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం, చంద్రయాన్ పల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, మాయిశ్చర్ యంత్రం ద్వారా తానే స్వయంగా తేమ శాతాన్ని కొలిచారు. 17 శాతానికి లోబడి తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, ఈ మేరకు ఎఫ్.ఏ.క్యూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తెచ్చేలా వారికి అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులకు సూచించారు. కేంద్రాలలో రికార్డులను పరిశీలించి, ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు అనే వివరాలను ఆరా తీశారు. ఈ కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులు పల్లా సందీప్, మల్లయ్య, చెవుల పెద్ద సాయిలును సెల్ ఫోన్ ద్వారా సంప్రదించి, బిల్లుల చెల్లింపులు జరిగాయా?...కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా?...సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది?... తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు తమ బ్యాంకు ఖాతాలలో జమ అయ్యాయని, కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, సకాలంలో ధాన్యం తూకం జరిగిందని రైతులు తెలుపగా, ప్రిన్సిపల్ కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అభినందిస్తూ, వారికి ప్రశంసాపత్రాలు అందజేయాలని తన కార్యాలయాల అధికారులను ఆదేశించారు. ఇదే తరహాలో కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని, రైతులకు అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచుతూ బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి తావులేకుండా వెంటదివెంట ట్యాబ్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.

**మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం...**

కాగా, రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు, రైస్ మిల్లర్లు ఇబ్బందిపడకూడదనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. జిల్లా పర్యటనకు హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ డీ.ఎస్.చౌహాన్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ, బిల్లుల చెల్లింపులు, సీఎంఆర్ కేటాయింపులు తదితర వాటిపై ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఇదివరకటితో పోలిస్తే రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మిల్లింగ్ తదితర అంశాలలో ప్రస్తుతం పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చిందని, స్పష్టమైన ప్రగతి కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఆశించిన రీతిలో సహాయ, సహకారాలు లభిస్తున్నాయని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. 2018 - 2019 సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జెస్ విషయమై భారత ఆహార సంస్థతో సమావేశం నిర్వహించి, సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులను ఒప్పించి రూ. 900 కోట్ల నిధులను మంజూరు చేయించామని గుర్తు చేశారు. దీనివల్ల మిల్లర్లకు ఎంతో లాభం జరిగిందని అన్నారు. ఇదే విధంగా గత చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న హ్యాండ్లింగ్ చార్జెస్ బకాయిలను సైతం ఇప్పించేందుకు గట్టిగా కృషి చేస్తున్నామని, మరో నెల, రెండు నెలల వ్యవధిలో ఈ సమస్య కూడా పరిష్కారం అవుతుందని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు ఇతర సమస్యలను సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వారి పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. అయితే, సీ.ఎం.ఆర్ కేటాయింపులు లక్ష్యానికి అనుగుణంగా సకాలంలో జరిగేలా ధాన్యం మిల్లింగ్ చేయాలని మిల్లర్లకు సూచించారు. ముఖ్యంగా పారాబాయిల్డ్ బియ్యం నిల్వల అవసరం ఎక్కువగా ఉన్నందున ఏమాత్రం విరామం లేకుండా మిల్లింగ్ జరిపించాలని అన్నారు. తెలంగాణతో పాటు కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సైతం మన రాష్ట్రం నుండే బియ్యం ఎగుమతి జరుగుతున్నందున నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. మిల్లింగ్ విషయంలో నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్లకు మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకోవాలని సూచించారు.

# జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా ఉమా హారతి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా ఉమా హారతి బాధ్యతలను స్వీకరించారు. మంగళవారం 2022-23 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన ఉమా హారతి వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై అందరి చూపు





అక్షర విజేత పిట్లం.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ దినస్థితిలోకి చేరిన పరిస్థితి కాలం పరిస్థితిలో అనుకూలించి కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం జరుపుకున్న తర్వాత కార్యకర్తలలో ఉత్సాహం పరుగులెత్తించింది ఇదే సమయంలో పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కష్టపడ్డ వారికి అధిష్టానం జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ ను సురేష్ షట్కర్ కు రావడంతో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు బొడ్ల రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. సందర్భంగా జహీరాబాద్ పార్లమెంటులో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారు అధిష్టానం ఎవరికీ టికెట్ ఖరారు చేస్తే వారికి సపోర్ట్ చేస్తారని వారు అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 10 సంవత్సరాలు ఎంపీగా పదవి అభివృద్ధికి నోచుకోలేధని అలాగే కౌలాస్ గ్రామాన్ని దత్తత తీసుకొని ఏమీ అభివృద్ధి చేయలేదని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు జుక్కల్ ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజులకే జనవరి 26న కౌలాస్ కోటపై జాతీయ జెండా ఎగురవేసి కౌలాస్ కోటకు ఒక వన్నె తెచ్చారనీ అన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలను నేపథ్యంలో జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు అండగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అదే ఊపుతో భారీ మెజార్టీతో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కూడా హస్తం గుర్తుకే మన ఓటు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన కోరారు.

# జుక్కల్ ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పిట్లం మండలంలోని గౌరారం తాండలో పిట్లం మండల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నరేందర్ సింగ్ వారి ఇంటికి ఆహ్వానించి ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కు శాలువాతో ఘనంగా సన్మానించి పూలమాల వేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఎలక్షన్స్ ముందు దేవుడికి మొక్కుకున్నారు. ఆదివారం నాడు వారి ఇంటికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం గౌరారం తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దిలీప్ సింగ్ ఎమ్మెల్యేకు పూలమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలందరూ అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. రాబోయే ఎంపీ ఎలక్షన్లో పార్టీకి గట్టిగా ప్రచారం చేసి గెలుపు దిశగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరారం తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిలీప్ సింగ్, పిట్లం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నరేందర్ సింగ్, పార్టీ కార్యకర్తలు ,రవి, ప్రతాప్ సింగ్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హామీలను అమలు

## .. హిందుత్వంపై కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటి ?

## ... నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల అభీష్టం మేరకే సంకల్ప పత్రం విడుదల చేసామని నిజామాబాద్ ఎంపీ, బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ లాగా దొంగ హామీలను ఇవ్వమని,ఇచ్చిన హమికి కట్టుబడి ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గడిచిన 70 సంవత్సరాల లో భారత దేశ చరిత్రను సంస్కృతిని సాంప్రదాయాలను ధ్వంసం చేసి బ్రష్టు పట్టించిందని ఆరోపించారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని భారతీయ జనతా పార్టీకి ప్రజలకు ఏమి అవసరమో, ఏమి కావాలో అదే చేస్తుందని, గడిచిన రెండు పర్యాయాలు మోడీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. ఈసారి ఎన్నికల్లో ప్రజల అభీష్టం మేరకు ప్రజాకర్షక పథకాలే లేకుండా, ప్రజలకు ఏమి కావాలో తాము ఐదేళ్లలో ఏమి చేయబోతున్నామో వాటి గురించి మాత్రమే మేనిఫెస్టో బదులు సంకల్ప పత్రాన్ని రూపొందించినట్టు పేర్కొన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిధులు మిగులు ఉండడం అనేది ఆశ్చర్యాన్ని కలిగించే విషయమని. అన్నారు వాటిని ప్రజల ఆకాంక్షల మేరకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఖర్చు చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఖమ్మం నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలే సంబంధిత నిధులను ఖాళీ చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల తరువాత ఈ విషయం హితబోధ కలుగుతుందని ఎన్నికల్లో ఓడిపోతే ఆయన పదవికి గండం ఉందన్నారు. రేవంత్ రెడ్డి లాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఉండడం దరిద్ర మన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని సీఎం చేసినందుకు ఆయన ఢిల్లీకి మూటలు మోస్తున్నారని వ్యాఖ్యానించారు. ఓడిపోయే సీట్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ లో లుకలుకలు ప్రారంభమయ్యాయని రేవంత్ రెడ్డిని నాయకులే నిలదీస్తున్నారని ఎంపీ అరవింద్ అన్నారు. ప్రధాని మోడీ జేపీ నడ్డా ఆధ్వర్యంలో దేశం పురోగమిస్తుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుస్తుందని అందుకు అనుగుణంగానే సంకల్ప పత్రం ప్రజల అభిప్రాయాల మేరకే తయారు చేయడం జరిగిందని అందులో సలహాలు సూచనలు స్వీకరించిన తర్వాతనే తయారు చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే హిందుత్వంపై ఆ పార్టీ స్టాండ్ ఏమిటో బహిర్గతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులను పని చేయనివ్వరని కేవలం అది కుటుంబ పార్టీ అని చేతలు చేయతలని ఉండనిస్తారన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్ పై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని తెలుపాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ అధికారంలోకి ఉన్నంతవరకు రోహింగ్యాలను బంగ్లాదేశీయులను చొరబాటుదారులుగా రాకుండా కట్టడి చేస్తామన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత నిజామాబాద్ కు పసుపు బోర్డు తెచ్చానన్నారు. నిజామాబాద్ జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ల తో పాటు బాసర్, త్రివేణి సంగమం, శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ పై కొత్త ప్రాజెక్టుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో జైలు నుంచి విడుదల కాదన్నారు. ఇప్పటికే ఈ అరెస్టు చేయగా తాజాగా సిబిఐ కూడా అరెస్టు చేసిందని ఆమెకు బెయిల్ రావడం అన్నది కుదరదని కుండబద్దలు కొట్టారు. లిక్కర్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత సీఎం కేజీ రివాల్ అరెస్టు కావడంతో అది ప్రజల పార్టీ కాదని పాపాల పార్టీగా ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. దేశంలో ఐదేళ్లకు ఒకసారి గ్రామపంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ఎన్నికలు జరగాలని వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదంతో బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. తద్వారా లక్షల కోట్ల ఆదాయం మిగులుతోపాటు నల్లధనం ఉండదని దేశం ప్రపంచంలోనే రెండో మూడవ ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చెందుతుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. దేశంలో అవినీతి అక్రమాలను బిజెపి పార్టీ ఉపేక్షించదని ప్రధానంగా పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం పై సీరియస్ గా ఉన్నామని భవిష్యత్తులో ఎలాంటి పునరావృత్తం కాకుండా కఠిన చట్టాలను తయారు చేశామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడిస్తేనే భారత రాజ్యాంగానికి,దేశానికి రక్షణ





అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:
కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానానికి నిరసనగా భారత రాజ్యాంగ రక్షణకై హిందుత్వ దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలని, జీవనోపాధి, ప్రజాస్వామ్యక హక్కుల సాధనకు బలమైన ప్రజా పోరాటాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ (చంద్రన్న) , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు సీపీఐ పట్టణ కార్యదర్శి కలిందర్ అలీ ఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ , బిజెపిలు అనుసరిస్తున్న ఫాసిస్టు విధానానికి దేశ ,విదేశీ కార్పొరేట్ శక్తులకు భారీ స్థాయిలో వరాల జల్లులు కురిపిస్తున్న పరిస్థితి ఉంది. బిజెపి కేంద్ర ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల్లో ప్రజలలో మతకల్లోహాలు సృష్టిస్తూ దేవుళ్ళ పేరు తోటి , మతం తోటి రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. ఈ మధ్యకాలంలో అయోధ్యలోని శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట పేరుతోటి ప్రజలందరికీ అక్షింతలు ఇస్తూ వాళ్లని మరోసారి మోసం చేసి అధికారాన్ని చేతికించుకోవడం కోసం శతవిధాలుగా బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. మరోవైపు ప్రజలపై క్రూరమైన దాడులకు పాల్పడున్న పాలకవర్గాలకు ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం ప్రాతినిధ్యం వహిస్తూ ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాల పైన, సామాజిక కార్యకర్తలపైన ఉక్కు పాదం మోపుతూ 'ఉపా'లాంటి ఇతర క్రిమినల్ చట్టాలను పెద్ద ఎత్తున ఉపయోగిస్తూ, ప్రజాస్వామిక వాతావరణాన్ని కూనిచేస్తుంది. ఇలాంటి పరిస్థితులలో పాసిస్తూ శక్తులు మన ముందుకు తెచ్చిన ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి ప్రజలందరూ ఐక్యంగా సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం. ఫాసిస్టు శక్తుల చారిత్రకంగా మన అందించిన విధులను నిర్వర్తించడానికి ప్రగతిశీల, ప్రజాస్వామ్య, దేశభక్తియుత శక్తులు, వ్యక్తులు అందరు కలిసి పోరాడవలసిన అవసరం ఆవశ్యకత మన అందరి పైన ఉందని, ఈ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయ వలసిన బాధ్యత మన పైన ఉంది అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. శ్రీనివాస్, న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) జిల్లా కార్యదర్శి మేకల రామన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నంది రామన్నలు వక్తలుగా ప్రసంగించారు.సిపిఐ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, ఉయ్యాల రాజేశం , సిపిఎం జిల్లా నాయకులు రాజేశ్వరి , ప్రకాశం , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ , మంగ, బ్రహ్మానందం, సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు సురేందర్, కాంతయ్య , రాజేశం , మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ ,

# కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్లిన శివంపేట టిఆర్ఎస్ శ్రేణులు.!!

## జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా.



అక్షర విజేత ,శివంపేట.
లోక్ సభఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం శివంపేట మండల కేంద్రంలో జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో భారీగా టిఆర్ఎస్ శ్రేణులు బయలుదేరారు. అనంతరం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అత్యధిక స్థానాలు గెలవడంతో పాటు మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో సభకు బయలుదేరారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధికి పూచీ నాది - బీజేపీ ఎంపీ అభ్యర్థి వినోద్ రావు



అక్షర విజేత తల్లాడ:
సత్తుపల్లి నియోజకవర్గం లోఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లాడ మండలం లోని మల్లారం,బాలంపేట, అన్నారుగూడెం, బిల్లుపాడు వెంగన్నపేట గ్రామాలలో అయన ఈరోజు పర్యటించి ఓటరు మహాశయులను ఓట్లు అభ్యర్థిస్తూ ప్రసంగిస్తూ ప్రచారం నిర్వహించారు. తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటన ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి తాండ్ర వినోదరావుతో పాటుగా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజులు కలసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.మల్లారం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈఅభివృద్ధి ఇంకా కొనసాగాలంటే మరొక్క మారు నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని వారి సైనికుడుగా మీ ముందుకు వచ్చానని మీ ఆశీర్వాదం కావాలని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు అనంతరం

బాలపేట్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్రంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.
అన్నారుగూడెం చేరుకున్నప్పుడు ప్రజలు డప్పుచప్పుళ్లతో, కళాకారుల తో కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ గతంలో అన్ని పార్టీలకూ అవకాశం ఇచ్చారని ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక ప్రజలను మోసం చేశారని ఈసారి అలా మోసపోవద్దని దేశంలో మచ్చలేని అవినీతి చేయని నిష్ణాతుడైన ప్రధానమంత్రి అభ్యర్థి నైన నాకు ఓటు వేయాలని వచ్చే ఎన్నికలలో తనకు అవకాశం కల్పిస్తే జిల్లాకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధిచేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్,తల్లాడ మండల నాయకులు గాడ్ కృష్ణారావు,చౌడ నాగేశ్వరరావు,నరేష్ ఎల్లంకి సుధాకర్,రాయల రమేష్,తొండపు మధుసూదనరావు, కటుకురి రవితేజ కొమ్మినేని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ లో కొండపాకకు చెందిన బుద్ధి అఖిల్ కు 321 వ ర్యాంక్



అక్షర విజేత కొండపాక
కొండపాక అఖిలభారత సర్వీసుల్లో ఉద్యోగుల నియామకం కోసం సివిల్ సర్వీసెస్ పరీక్ష 2024 జనవరిలో నిర్వహించగా అట్టి ఫలితాలు మంగళవారం విడుదల అయ్యాయి. సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో కొండపాక మండల కేంద్రానికి చెందిన బుద్ధి నరేష్ లలిత ల పెద్ద కుమారుడు బుద్ధి అఖిల్ యాదవ్ జాతీయ స్థాయిలో 321 ర్యాంకు సాధించాడు.అఖిల్ 1నుండి7తరగతి వరకు కొండపాక లోని సాయి పబ్లిక్ స్కూల్, 8నుండి 10 తరగతి వరకు సిద్దిపేట లోని రవీంద్ర హైస్కూల్,ఇంటర్ సిద్దిపేట లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో , ఇంజనీరింగ్ విద్య కాకతీయ విశ్వవిద్యాలయం లో విద్యాభ్యాసం పూర్తి చేశాడు. అనంతరం స్వంతంగా పట్టుదలతో ప్రిపరేషన్ అయి 2024జనవరిలో పరిక్ష రాయగా సోమవారం విడుదల చేసిన సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో 321వ ర్యాంకును సాధించడం జరిగింది. బద్ది అఖిల్ మెదటి రెండు ప్రయత్నాలలో ఇంటర్వ్యూ వరుకు వెళ్లాడు తర్వాత 2021 లో 566 ర్యాంక్ పోంది ఐపిఎస్ గా ఎన్నికై ట్రైనింగ్ తీసుకున్నాడు. ఐఎఎస్ సాధించాలని మెక్కవోని పట్టుదలతో ప్రయత్నంచి జాతీయ స్థాయి లో 321వ ర్యాంక్ రావడంతో వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛపూరిత నిష్పక్షపాత మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి: జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపీఎస్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛపూరిత నిష్పక్షపాత మరియు ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఓటింగ్ చేసేలా సహకరించాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపీఎస్ గారు తెలియజేశారు. మంగళవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఐఎఎస్,జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపిఎస్ మరియు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపీఎస్ గారు మాట్లాడుతూకొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావున దీనికోసం తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్టుగా తెలియజేశారు. అలాగే పోలింగ్ స్టేషన్లో కావాల్సిన కనీస సౌకర్యాలను ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు.చెక్ పోస్టులలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ చెక్ పోస్టుల గుండా మద్యం, పరిమితికి మించిన డబ్బులు మరియు గంజాయి అక్రమ రవాణా కు పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసేందుకు రాజకీయ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు అందరూ ఎన్నికల విధుల అధికారులకు సహకరించాలని తెలియజేశారు.
ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపారు. లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో 1004 లీటర్ల మద్యాన్ని స్వాదినపరుచుకున్నమని,వాటి విలువ రూ.4,96,989 ఉ%శీ%టుంది.రూ.1,34,86,860 ల క్యాష్, 17 ఎల్జి మిక్సర్లు ,43 కూలర్ వాటి విలువ 1,75,283 రూ విలువ గల వస్తువులను మరియు 1.15 కేజీల గల గంజాయిని సీజ్ చేయడం జరిగింది.రౌడీ షీట్, సస్పెక్ట్ షీట్ మరియు చెడు నడత గల వారిని 360 మందిని ఇప్పటికే బైండోవర్ చేశామని తెలియజేస్తూ ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు ఏదైనా రాజకీయ పార్టీ నాయకులు ఎలాంటి సమావేశం మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్న సువిధ యాప్ ద్వారా కనీసం 48 గంటల ముందు సంబంధిత నోడల్ అధికారి య్నొక్క ధ్రువీకరణ తీసుకోవాల్సిందిగా తెలియజేశారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, డి.ఎస్.పి సదయ్య , సిఐ సతీష్ జిల్లా ఉన్నత అధికారులు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# వనం వారి ఆత్మీయ సమ్మేళనం

అక్షరవిజేత, పాపన్నపేట
వనం వారి ఆత్మీయ సమ్మేళనానికి పద్మశాలీ కుటుంబసభ్యులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశాలీ నేత వనం రవీందర్ విజ్ఞప్తి చేశారు. మే 1న బుధవారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు హైదరాబాద్ లోని కర్నాటి గార్డెన్-ఆటోనగర్బి వనస్థలిపురం, హైదరాబాద్ లో "వనం వారి ఆత్మీయ సమ్మేళన"కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వనం అరవింద్ నేత తెలిపారు. జిల్లాలోని పద్మశాలీలు ఈకార్యక్రమానికి కుటుంబ సమ్మెతంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వచ్చే అతిథులకు భోజన వసతి సదుపాయాలు కల్పించామని వివరించారు.

# 3 కిలోల ఎండు గంజాయి పట్టివేత



అక్షర విజేత ఆదిలాబాద్ ప్రతినిధి:-
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని గౌరీ కొలంగూడ గ్రామానికి చెందిన ఆత్రం భీంరావు ఇంటిలో ఎండు గంజాయి ప్రజలకు అమ్ముతున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు జైనూర్ పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు అతని ఇంటిలో 3కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. వాటిని పంచుల సమక్షంలో పంచనామా చేసి స్వాదీన పరుచుకుని అయనపై కేసు నమోదు చేసినట్లు జైనురు పోలీసులు తెలిపారు

# సత్యనారాయణ కుటుంబానికి నేనున్నాను అని మనోధైర్యం తెలిపిన సంఘ సేవకులు!!

## జెడ్పీటిసి పబ్బామహేష్ గుప్తా!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామం లో మాజీ వార్డు సభ్యులు హౌసుల సత్యనారాయణ రోడ్డు యాక్సిడెంట్ కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు, జెడ్పిటిసి పబ్బామహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. అతను తక్షణమే వారి కోరిక మేరకు ఆ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపి నేను ఉన్నాను అని భరోసా కల్పించి సొంత నిధుల నుండి ట్రై సైకిల్, మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, ఉప సర్పంచ్ కుమ్మరి శంకర్, బొగ్గుల విజయ్, సోమన్న గారి రవీందర్ గౌడ్, సారా శ్రీకాంత్, సాకలి రాములు, బ్యాగరినరేందర్, మరియు రత్నాపూర్ పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్

# బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని గెలిపించండి

## మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి





అక్షర విజేత, మోర్తాడ్ : పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని భారి మేజరిటితో గెలిపించాలని మాజీ మంత్రి, బాల్కొండఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాల్కొండ నియోజకవర్గంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజి మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రూపంలో ఉండదు ఇంకో రూపంలో నూతన ప్రభుత్వం ఏర్పడుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తి స్థాయిలో తగ్గిపోతుంది. లోకల్ బాడీ ఎలక్షన్లలో నామ రూపాలు లేకుండా పోతుంది. రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే ప్రజలో కోపం పెరుగుతుంది. దొంగ హామీలు ఇచ్చి గెలిసిండు అన్ని సాధారణ ప్రజలు అంటున్నారు. సాధ్యం కాని, అలవి కానీ ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిండు. ఇప్పుడు పార్టీని మారే అవకాశ వాదులు రానున్న రోజులో బాధపడే రోజులు వస్తాయి. కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ఇక్కడి ప్రజల కష్టాలు తెలువవు. ఎమ్మెల్సీగా, జీవన్ రెడ్డి ఎంపీగా అర్వింద్ ఈ ప్రాంత ప్రజల కష్టా సుఖాలు ఎప్పుడైనా పలు పంచుకున్నార అని ప్రశ్నించారు. అహంకారి అయిన బిజెపి ధర్మపురి అరవింద్ ను,ప్రజలకు ఏనాడు అందుబాటులో లేని కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు, గుణ పాఠం చెప్పాలన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలు ఒడించాలి. బాజరెడ్డి రెడ్డి గోవర్ధన్ కు ఇక్కడి ప్రజల కష్టసుఖాలు తెలుసు, అనుభవం ఉన్న నాయకుడు ప్రజల మధ్య ఉండే నేత ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోయో రోజు రేవంత్ రెడ్డి కీ 7500 కోట్ల రూపాయలను రాష్ట్ర ఖజానాలో ఉంచి దిగిపోయారు ఆ డబ్బులు ఏమైయాయి. దేశంలో అబద్ధాలు అడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత మహిళలకు ఉచిత బస్ బంద్ కాబోతోంది. నష్టాలను బరించడం మా వల్ల కాదు అని ఆర్టీసి చేతులు ఏతేస్తుంది. పార్లమెంట్ ఎలక్షన్ లు ఉన్నప్పుడే ఇచ్చిన హామీలు సరిగ్గా అమలు చేయడం లేదు. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓట్లు వేశాక వీరు హామీలు అమలు చేస్తారా ప్రజలు ఒక్కసారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల వీడియోలు మీ మొబైల్స్ కి పంపుతాము వాటికి ఆయా గ్రామాల్లో ఎవరికి ఏ హామీలు ఇచ్చి మోసం చేశారో చూయించి మనం ప్రజలను ఓట్లు అడగాలన్నారు. రైతులను, మహిళలను, యువతకు అనేక హామీలు ఇచ్చారు. వాటిని ప్రజలకు చూయిస్తూ ఈ హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలంటే ప్రశ్నిచే కేసీఆర్ సైనికుడు బాజిరెడ్డి గారికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అడగాలి రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ. ఇక్కడి ప్రజల చిరకాల కోరిక మేరకు పార్లమెంట్ లో ప్రయివేట్ బిల్లు పెట్టాను. దానికి మద్దతు కావాలంటే బాజీ రెడ్డి గోవర్ధన్ లాంటి ఎంపిలు మనకు కావాలి. అందుకు బాజిరెడ్డి గోవర్దన్ ను సంపూర్ణ మెజార్టీతో గెలిపించాలి. మచ్చలేని నాయకుడు బాజిరెడ్డి పార్టీ నుండి చెత్త పోతుంది. ఆ చెత్త వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదు. నిక్కసైన కార్యక్తలు మనతో ఉన్నారు. ఎవ్వరు అదర్యపడ్డవద్దు మనకు మచ్చి రోజులు వస్తాయి. కేసిఆర్ పాలన పై అనేక రాష్ట్రాల ఇప్పటికి ప్రజలు నాయకులు ప్రశంసిస్తూ న్నారు. బాజీ రెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి మాట్లాడుతూ ప్రజలు, రైతులు కేసీఆర్ ను వదులుకొని బాధపడుతున్నారు. రేవంత్ రెడ్డి జుట్ట మాటలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు ఒక్కసారి కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చి చూద్దాం అని ప్రజలు అనుకుంటే ఆ నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ నిలుపు కోలేదు. ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది ప్రజలు సిద్దంగా ఉన్నారు పార్లమెంటు ఎన్నకల్లో కాంగ్రెస్ పార్టీ కీ బుద్ధి చెప్పడానికి నేను పక్క లోకల్ బుల్లెట్ దిగిన..బుల్లెట్ కు భయపడని. వ్యక్తిని సిరికొండ, బాల్కొండ ప్రాంతా ప్రజలు రాజకీయంగా ఎదగడానికి పునాదులు వేశారు. బుట్టచోరు బుడేరా?న్ మాటలు. ఆరు గ్యారెంటీ'లతో. ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ తూపాకిరామడు బుట్టచోరు మాటలు 'ఆరు గ్యారెంటీ' లతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ నేటికీ 120 రోజులు గడుస్తున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంకాంగ్రెస్ పార్టీ ఏవైతే ఇస్తానని ఇవ్వలేదో ప్రతి ఒక్క గ్రామంలో చర్చ పెట్టాలి. ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలి. ఆయన సూచించారు. ఆశీర్వదించండి సేవకుడిగా పనిచేస్తా పార్లమెంట్ సమావేశాలు నడిచినప్పుడు ఢిల్లీకీ మిగతా రోజులు నిజామాబాద్ జిల్లా ప్రజల అందుబాటులో ఉండి మరింత సేవ చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## -సెక్టార్ అధికారులందరూ తమ తమ పోలింగ్ స్టేషన్ లను సందర్శించి జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

## - సెక్టార్ అధికారులకు 2 వ రోజు శిక్షణా కార్యక్రమం

**తాండూరు ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు**

అక్షర విజేత ,తాండూర్

తాండూరు పట్టణంలో ని ఆదివారం సోమవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి %ఁ% ఆర్డీవో మాట్లాడుతూ - మే 13న నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికలు నిర్వహించుటకు తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించబడిన 26 మంది సెక్టార్ అధికారులందరూ తమ తమ పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అవసరమగు మౌలిక సదుపాయాలు ర్యాంపు, త్రాగునీరు , కరెంటు సదుపాయం , ఓటర్లకు అనుగుణంగా టెంటు, త్రాగునీరు కల్పించి ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్లో ఏవైనా సౌకర్యాలు లేకుంటే, వెంటనే తెలియజేయాలని ఆదేశించడ మైనది . అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారి డైరీ, ఫారం 17-సి, మాక్ పోలింగ్ జాగ్రత్తగా నిర్వహించుటకు తగు సూచనలు జారీ



చేయడమైనది . ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు తారా సింగ్, కిషన్, వెంకటేష్, మునిరుద్దీన్, ఎన్నికల ఉప తహసిల్దార్ లలిత , మాస్టర్ ట్రైనర్స్ బస్వరాజ్, మృత్యుంజయ స్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నరు

# ఇంటింటికి ప్రచారం చేపట్టిన మండల బిజెపి నాయకులు

అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ ఆధ్వర్యంలో నిజాంబాద్ జిల్లా లోక్సభ బిజెపి అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ ను రెండవసారి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ మండల బిజెపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ, దుకాణ సముదాయాలను వద్దకు వెళ్లి ప్రచారం చేస్తూ, పోస్టర్లనుఅతికిస్తూ, కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. కొన్ని పార్టీలు మతాల పేరుతో ఓటు బ్యాంకు ను చీల్చి ఉపయోగించుకుని ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రధాని మోడీ దేశాన్ని అనతి కాలంలోనే ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపారన్నారు. మూడోసారి ముచ్చటగా ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వంకు పట్టం కట్టాలని వారు పేర్కొన్నారు. బిజెపి లోక్సభ అభ్యర్థి ధర్మపురి అరవిందును, రైతులు, రైతు మహిళలు, స్వయం సహాయక గ్రూప్ మహిళలు, యువకులు, దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న బిజెపి పార్టీకి పట్టం కట్టాలని, జిల్లా బిజెపి అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవిందును భారీమెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచార



కార్యక్రమంలో బిజెపి మండలా నాయకులు మాజీ ఎంపీటీసీ, ఎమ్మాజీ మురళి గౌడ్, సీనియర్ బిజెపి రైతు నాయకులు లక్ష్మీనారాయణ, జెసి గంగారెడ్డి, పలువురు బిజెపినాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం



అక్షర విజేత పిట్లం.

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డి ఆర్ డి ఓ చంధర్ నాయక్ మండల అభివృద్ధి అధికారి కమలాకర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రధాన సమస్య నీటి సమస్య మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ఎండవేడికి ప్రజలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాసరావు డిఎల్పిఓ నాగరాజు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది టి ఏ లకు ఎఫ్ఏ లకు సమీక్ష సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పనులలో ఉపాధి కూలీలు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు పనిచేసే విధంగా చూడాలని ఉపాధి కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పనిచేసే వారికి అందరికీ ఉపాధి హామీ పని కల్పించాలని ఎంపీడీవో కమలాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్ టి ఏ లు హాకీం తదితరులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్ పల్లి మండలం కో-ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యులు పాషా, ఆయనతోపాటు మరో వందమంది బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీ.ఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగస్వామ్యం అయి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లోక్సభ అభ్యర్థి జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులు, నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, చేరిన వారికిసునీల్ కుమార్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, అజారుద్దీన్, గంగారెడ్డి, పాలెపు నరసయ్య, బుచ్చి మల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుకున్న పిప్రి జనార్ధన్, పలువురు కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత అరిగేలా జనార్ధన్ తన సొంత గూటికి చేరుకున్నారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు వెన్నెల సందీప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గి దామోదర్ గౌడ్, సూర దశరథ్, బట్టు శేఖర్, బట్టు కార్తీక్, వెన్నెల సుధీర్, మంతెన నరేష్, పెండ రాజు, గొట్టి రాజన్న , వినోద్ తో పాటు మరో 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలిచే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిప్రి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పఠాని జేమ్స్, రాజేష్, పల్లె శేఖర్,కోరాడి లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేత
బుధవారం ఏప్రిల్ 17,2024
హైదరాబాద్






## వన్యప్రాణులకు నీటి వసతి ఏర్పాటు చేసిన ఫారెస్ట్ అధికారులు



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏరుగట్ల గ్రామ శివారులో గల భీమన్న గుట్టలో వన్యప్రాణులకు తాగునీటికై సాసర్లు (వసతి) ఏర్పాటు చేసినట్లు కమ్మర్ పల్లి రేంజ్ ఫారెస్ట్ అధికారులు రాథోడ్ తుకారం తెలిపారు. మండల కేంద్రంలోని ఏరుగట్ల గ్రామ శివారులో గల భీమన్న గుట్టలో, భీమన్న గుట్ట పక్కన ఉన్న మరో గుట్టలో ఐదు చొప్పున తాగునీటి వన్యప్రానులకై సౌకర్యం కల్పించామన్నారు. ఆయన వెంట బీట్ అధికారి లింగన్న, పలువురు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతుల నిర్వహణ



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోనీ మిషన్ భగీరథ పైప్ లైన్ చెడిపోవడంతో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎండలు విపరీతంగా కొడుతున్నాయని ప్రజలకు ఇబ్బంది నీటి సమస్య తలెత్తకుండా చూడాలని వెంటనే పంచాయతీ సిబ్బంది చేత పిట్లం గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి పైప్ లైన్ మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఆర్డబ్ల్యుఎఫ్ ప్రవళిక పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన మోర్తాడ్ రజక సంఘ యువకులు



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన రజక సంఘ యువకులు ప్రజా నిలయం భవనంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన రజక సంఘ యువకులకు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి, స్వాగతం పలికి, అభినందించారు. రజక సంఘం సభ్యులకు, యువకులకు, ఎల్లవేళలా అండగా ఉంటానని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, పలువురు రజక సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు

అక్షర విజేత, మాక్లూర్ : డీకంపల్లి గ్రామంలో పశువులకు ఉచిత టీకాలను వేశారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు కిరణ్ దేశ్ పాండే గాలికుంటు టీకాలు పశు వులకు వేశారు. ప్రస్తుతం పశువుల్లో ఈ గాలికుంటు వ్యాధి లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయని గుర్తుచేశారు.వ్యాధిని నిరోధించేందుకు ప్రభుత్వం అందించే ఈ ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ గాలికుంటు వ్యాధి లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయని గుర్తుచేశారు.వ్యాధిని నిరోధించేందుకు ప్రభుత్వం అందించే ఈ ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి.సిబ్బంది వినీత, శ్రీనివాస్, జైల్ సింగ్ ,సుధీర్,తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం కు గల్ఫ్ బాధితుల వినతిపత్రం

అక్షర విజేత మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని తాజ్ డెక్కన్ హెూటల్లో గల్ఫ్ బాధితులతో, గల్ఫ్ బాధిత వివిధ సంఘాల నాయకులతో మంగళవారం గల్ఫ్ భరోసా ఆత్మీయ సమావేశం జరిగినట్లు గల్ఫ్ రిటర్నింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ పి.సి.సి. ఎన్నారై సెల్ కన్వీనర్ చాంద్ పాషా మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. కల్ప భరోసా ఆత్మీయ సమావేశానికి ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా గల్ఫ్ బాధితుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాధితుల సంక్షేమానికై ఎన్ఆర్ఐ ఏర్పాటు చేయడమే కాకుండా, అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఎన్నారై డిక్లరేషన్ ఏర్పాటు చేసి ప్రతి గల్ఫ్ బాధిత కుటుంబాలకు 5 లక్షల ఎక్స్రేసియా, ఇతరత్రా లబ్ధి పథకాలు అందజేయన్నట్లు సీఎం తెలిపినట్లు ఆయన తెలిపారు. గల్ఫ్ సమావేశం అనంతరం హైదరాబాదులోని డాక్టర్ హెూటల్ ముందు హాలులో నిజాంబాద్ జిల్లా లోక్సభ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలంటూ, గల్ఫ్ బాధిత సంఘాల నాయకులతోపాటు, గల్ఫ్ బాధితులు ఎన్నారై డిక్లరేషన్ కరపత్రికలను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు.



నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ లోక్సభ అభ్యర్థి ఈనెల 22న నామినేషన్ వేసే రోజున భారీ ఎత్తున కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి నామినేషన్ కు గల్ఫ్ బాధిత కుటుంబాలు అధిక సంఖ్యలో విచ్చేస్తామని టి.పి.సి.సి గల్ఫ్ రిటర్నింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గల్ఫ్ బాధిత సంఘనాయకులు, గల్ఫ్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ గా వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం కొట్టాల యాదగిరి

**బిజెపి ఉడుత ఊపులకు భయపడేది లేదు**

**కెసిఆర్ కుటుంబం పై అక్రమ కేసులు సిగ్గుచేటు**

**సంకల్ప బలంతోనే వివిధ ప్రాజెక్టుల నిర్మాణం**

**బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతో సమగ్రాభివృద్ధి సాధ్యం**

**బిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్**




అక్షర విజేత గజ్వేల్ :- కేంద్రంలోని బిజెపి సర్కార్, ప్రధాని నరేంద్ర మోడీ ఉడుత ఊపులకు భయపడేది లేదని, ఆలాగే కెసిఆర్ కుటుంబంపై కక్షపూరితంగా నమోదు చేసిన కేసులకు తగిన విధంగా బుద్ధి చెప్తామని బిఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, నాచగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారం చేపట్టగా, ఇప్పటికే వంద రోజులు దాటుతున్నా అమలు చేయకపోవడం సిగ్గుచేటని నిలదీశారు. అంతేకాకుండా కెసిఆర్ సంకల్ప బలం, మాజీ మంత్రి హరీష్ రావు కృషి, అప్పటి కలెక్టర్, ఇప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి చొరవ ఫలితంగానే మల్లన్న సాగర్, కొ%శీ%డ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. నిస్వార్థంగా సేవలందించే మంచి మనస్తత్వం కలిగిన వెంకటరామిరెడ్డిని గెలిపించుకుంటే గజ్వేల్ సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. పార్లమెంట్ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీ ప్రకటించినట్లు ఎద్దేవా చేశారు. రైతులు, యువత, వృద్ధులు, వితంతు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో వారి అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదని, రూ 500 బోనస్ వెంటనే ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే వంద రోజుల్లో వివిధ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి పేదలను అధోగతిపాలు చేస్తుండగా, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 పార్లమెంటు స్థానాలు దక్కించుకోవడం ఖాయమని వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పడిగే రాజు, లింగ స్వామి, నరేష్, రమేష్, శేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ సీతారామ శ్రీ స్వామి రంగ రంగ వైభవంగా జాతర ఉత్సాహాలు

## శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ ఉత్సవం -చారిత్రకంగా ప్రసిద్ధి గాంచిన దివ్య క్షేత్రంగా వెలసిన జుంటుపల్లి

అక్షర విజేత,తాండూర్
తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం జుంటుపల్లి గ్రామ చివరలో దట్టమైన అడవి ప్రాంతంలో కొండపై వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)తేది 16-04-2024 మంగళవారం ఉ"10:15నిలకు ధ్వజారోహణం,ఆ రాత్రి 10:15నిలకు ఎదుర్కోలుతేది 17-04-2024 బుధవారం ఉ "11:31నిలకు శ్రీవారి కల్యాణోత్సవం రాత్రి 9:55నిలకు విమాన రథోత్సవం 18-04-2024 గురువారం మధ్యాహ్నం 3:35నిలకు పెరుగు బసంతం వసంతోత్సవం శేషవాహన సేవ తేది 19-04-2024 శుక్రవారం ఉ"10:25 నిలకు శ్రీ మహాలక్ష్మి పూజ హరికథ కాలక్షేపం అన్నదానం ఉత్సవ సమాప్తి జరుగును,ఈ ఆలయం తాండూర్ నియోజకవర్గం నుండి 12 కిలోమీటర్ల దూరంలో కొడంగల్ వెళ్లే మార్గంలో జుంటుగిరిలపై 800 సంవత్సరాల క్రితం వెలసిన అప్పటి ఈ ప్రాంతం దట్టమైన అభయ అరణ్యం ఉండేది,ఈ అరణ్య ప్రాంతానికి యాదవ వంశమున జన్మించిన ఇద్దరూ అన్నదమ్ములు వెంకట ఉద్దండరావ్ కృష్ణ,ఉద్దండరావు గోవుల కాపరులుగా ఉంటూ తమ గోమందాలతో పాటు తరచూ ఈ ప్రాంతానికి వేటకై వచ్చేవారు,అయితే ఒక రోజు ఆ అడవి ప్రాంతంలో తమ గోవులు తప్పిపోవడంతో వేటలో సైతం విఫలం కావడం సకాలంలో గోవులు దొరకకపోవడంతో వంటి పరిమాణాల వల్ల ఆరోజు రాత్రికి అడవి ప్రాంతంలోనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది,కనుక అనుమతి లేనిదే మందిర నిర్మాణం చేస్తున్నందున అధికారులు వెంకట ఉద్దండరావును చెరసాలలో వేసి బంధించి తాళం వేయడంతో తాళలు విడివిడిగా పడినవి అప్పుడు అధికారులు విషయాన్ని జగిర్ దారుకు తెలపగా అది చూసి జాగిర్దర్ ఆశ్చర్యానికి గురై వారి భక్తికి మెచ్చి జుంటుపల్లి జాగీర్దార్ ను వెంకట ఉద్దండరావును ఇన్నాముగా రాసి ఇచ్చినారు అప్పటినుండి అతడు బ్రహ్మచారిగా ఉంటూ తన తమ్ముడు కృష్ణ ఉద్దండరావుకు వివాహం జరిపించి వెంకట ఉద్దండరావు జమీందారుగా ఉంటూ స్వామివారికి ద్వికాల పూజలు చేస్తూ పూజారిగా నిలిచారు అప్పటినుండి ఆనవాయితీగా వారి వంశకులే దేవాలయ కార్యక్రమాలకు ప్రతి సంవత్సరము 8వ తరం వారు అలయ కార్యక్రమాలు నిర్వహిస్తారు కాగా ఈసారి హనుమంతరావు ఆలయ చైర్మన్ గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ బాలరాజు తెలిపారు వ్యవస్థాపక ధర్మకర్తల మండలి అధ్యక్షతన ఆ మండలి జే హనుమంతరావు దంపతుల చేతుల మీదుగా అయోధ్య నగరదీశ్వరులు దశరథ మహారాజు జేష్ట పుత్రుడు శ్రీరామచంద్రమూర్తికి మిథిలాలోన నగరదీశ్వరులు జనక మహారాజు ఏకైక పుత్రిక సీతాదేవిని ఇచ్చి ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా వివాహము జరుపుచున్నారు అయితే ఈ ఆలయంలో ఆలయ ప్రాంగణంలో అలయ చుట్టుపక్కల అనేక విశేషాలు దాగి ఉన్నాయి స్వామి వారి నాభి నుండి తీర్థం రావడం అనేది ఇప్పటికీ ఎప్పటికీ తెలియని రహస్యమే స్వామి వారి మూల శిలాల్లో కాళ్ల వరకు ఆంజనేయస్వామి అవతారం పైన వరకు లక్ష్మీనరసింహస్వామి అవతారంగా,కంఠం పైన ఆదిశేషుడు అవతారం తర్వాత సాలిగ్రాం నాలుగవ అవతారం కలిపి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంగా వెలసింది అలాగే పూజారి వరదరాజ్ జోషిల ద్వారా విశిష్ట గురించి వింటే ఆచార్యమేయక తప్పది, గాడిదొన విశిష్టత ఆదివారం అమావాస్య తో పాటు పర్వదినాలలో పిల్లలు కాని వారు సోమిరెడ్డి తగిలిన పిల్లలు ఇతరత్రా రుగ్మతలు కలవారు ఆ దోనలో స్నానాలు చేసుకొని వారి వారి శరీరాలపై ఉన్న బట్టలను అక్కడే వదిలేసి స్వామివారి పుష్కరిలో స్నానం చేసుకొని స్వామివారికి దర్శించుకుంటారు,మహా వృక్షం విశేషం ఉదయం నాలుగు గంటలకు చెట్టుకు మొగ్గలు వేయడం రాత్రి 12



గంటలకు పుష్పాలుగా మారి ఉదయం సూర్య రష్మీ కంటే ముందు స్వామివారి పూజ సమయానికి ఆ పువ్వులు రాలిపోవడం జరుగుతుంది అయితే ఇలాంటి వృక్షం తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరంలో ఉన్నట్లు తెలుస్తుంది ఈ వృక్షంకు పేరు లేకపోవడం ఆశ్చర్యం ఆ వృక్షంపై సైంటిస్టులు పేరు కనుక్కోకపోవడం విశేషం రాములవారు సీతమ్మను లంక నుండి తీసుకొని ఈ మార్గం గుండెనే వెళ్లడం జరిగిందని తెలుస్తుంది ఇందుకు నిదర్శనం గుడికి వాయువు దిశలో ఒక పెద్ద బండరాయి గలదు ఆ బండకు రాములవారు బాణం కొట్టగా ఆ బండ బాన ఆకారంలో చిలి చివరికీ నీళ్ళు ఉద్భవించాయి ఆ నీటిని సీతమ్మ వారు స్నానం ఆచరించుకొని వెళ్లారు రెండు కోనేరుల మధ్యలో వెలసిన బ్రహ్మసూత్రం కలిసిన శివలింగం ప్రతిష్టాపన చేసి పూజ కార్యక్రమం చేశారు అందుకే దానిని సీతమ్మ గాడి దోనగా పేరుగాంచింది,ఈ గాడిదొవలో ఎప్పటికీ నీళ్లు ఉంటాయి,గత 40 సంవత్సరాలు నుండి పగిడిపల్లి గ్రామనికి చెందిన ఎఫ్ ఎస్ గిరి బిల్డర్ (పూణే) అన్నదానం నిర్వహిస్తారు,